శ్రీ పూర్ణప్రజ్ఞ గ్రంథమాల - పంచమ కుసుమము

శ్రీ హయగ్రీవాయ నమః

ఆత్మసమర్పణము

గ్రంథకర్త

కవిశేఖర పళ్ళె పూర్ణప్రజ్ఞాచార్యులు,

గుంటూరు హిందూకళాశాలా సంస్కృతాధ్యాపకులు

—•—

ఈయని

శ్రీ జంధ్యాల సీతారామశాస్త్రిగారి

ద్రవ్యసాహాయ్యమున

గుంటూరు చంద్రికా పబ్లిషింగ్ కంపెనీ వారిచే

ప్రచురింపఁబడియె.

1948

 [1-0-0

శ్రీ పూర్ణప్రజ్ఞ గ్రంథమాల - పంచమ కుసుమము

శ్రీ హయగ్రీవాయ నమః

ఆత్మసమర్పణము

గ్రంథకర్త

కవిశేఖర పళ్ళె పూర్ణప్రజ్ఞాచార్యులు,

గుంటూరు హిందూకళాశాలా సంస్కృతాధ్యాపకులు

— ♦ —

ఈయన

శ్రీ జంధ్యాల సీతారామశాస్త్రిగారి

ద్రవ్యసాహాయ్యమున

గుంటూరు చంద్రికా పబ్లిషింగ్ కంపెనీ వారిచే

ప్రచురింపఁబడియె.

1948

655

 [1-0-0

సభాంతమునఁ గృతిపతులగు శ్రీ దేశభక్త

కొండ వెంకటప్పయ్య పంతులుగారు చెప్పిన

పద్యములు

పూర్ణప్రజ్ఞులు మహా పూజ్యపాదులుగదా
ఘనతర పాండిత్య గరిమఁజేసి
వర్ణనాతీతమా వారి కవిత్వంబు
రత్నరాజిత మహార్ణవము వోలె
కర్ణపుటంబులఁ గమనీయగానంబు
లలిత శబ్ద వ్రాత రచన వినఁగ
పూర్ణభావ ప్రభా పుంజంబు తిలకింప
జ్ఞానచక్షువుగాంచు జ్ఞానభాను

గాంధిపాదుల చరితంబు కవిత యగుట
పూర్ణప్రజ్ఞకు వినియోగ పూర్తియబ్బె
పేర్మి నాకిందు స్థానంబుఁ బెట్టియుంట
పూలు గ్రుచ్చిన నారకుఁ బువ్వు తావి
యమరినట్టుల నొక కొంత యలరె ఘనత
ప్రేమ యెఱుఁగదు మేరలు ప్రియులయెడల
వందనంబులు పదివేల వందనములు
హృదయమను పళ్ళె మందించు నిదిగొ గొనుఁడు॥

సభాంతమునఁ గృతిపతులగు శ్రీ దేశభక్త

కొండ వెంకటప్పయ్య పంతులుగారు చెప్పిన

పద్యములు

పూర్ణప్రజ్ఞులు మహా పూజ్యపాదులుగదా
ఘనతర పాండిత్య గరిమఁ జేసి
వర్ణనాతీతమౌ వారి కవిత్వంబు
రత్నరాజిత మహార్ణవమువోలె
కర్ణపుటంబులఁ గమనీయగానంబు
లలిత శబ్ద వ్రాత రచన వినఁగ
పూర్ణభావ ప్రభా పుంజంబు తిలకింప
జ్ఞానచక్షువుగాంచు జ్ఞానభాను

గాంధిపాదుల చరితంబు కవిత యగుట
పూర్ణప్రజ్ఞకు వినియోగ పూర్తియబ్బె
పేర్మి నాకిందు స్థానంబుఁ బెట్టియుంట
పూలు గ్రుచ్చిన నారకుఁ బువ్వుతావి
యమరినట్టుల నొక కొంత యలరె ఘనత
ప్రేమ యెఱుఁగదు మేరలు ప్రియులయెడల
వందనంబులు పదివేల వందనములు
హృదయ మను పళ్ళె మందించు నిదిగొనుఁడు॥

విజ్ఞప్తి

ఆత్మసమర్పణ మనునియ్యది యొకఖండకావ్యము. 'ఇతిహాస కథోద్భూత మితరద్వా సదాశ్రయమ్' అను నాలంకారిక సూక్తి ననుసరించి

శ్లో॥ భావ మిచ్ఛతి సర్వస్య నాఽభావే కురుతే మనః
సత్యవాదీ మృదు ర్దాంతో య స్స ఉత్తమపూరుషః

అను మహాభారతోక్తికిఁ బ్రథమోదాహరణమై లోకోత్తరగుణములచేఁ బ్రపంచప్రఖ్యాతి గన్న ఉత్తమపూరుషుఁడగు శ్రీ గాంధీమహాత్ముని జీవితసంగ్రహ మిందుఁ గథావస్తువుగా గ్రహింపఁబడినది. మహాత్యాగియగు మహాత్ముఁడు తనసర్వస్వమునుబోలె నాత్మనుసైతము దేశారాధన కర్పించుట యిందుఁ బరమలక్ష్య మగుట నీకబ్బమున కాత్మసమర్పణనామ ముంచఁబడినది. ఈకావ్యమిట్లు వ్రాయుదు నని నేను కలనైనఁ దలంచలేదు. ఇది దైవవిలసితము. 1943 జనవరి 30 తేది సాయంకాలము నేను మా కళాశాలనుండి వచ్చుచుండఁగా మహాత్ముఁడు దుండగుల తుపాకిగుండులకు బలియైనాఁడను విషాదవార్త నా వీనులఁ బడెను. దాన ద్రవీభూత మగు నాహృదయంబునుండి 'అబ్రహ్మణ్యంబబ్బా!' (తృతీయబిందువు 21) పద్య మవతరించెను. నాఁటి రేయి నిదుర పట్టలేదు. మనస్సు మన

విజ్ఞప్తి

ఆత్మసమర్పణ మనునియ్యది యొకఖండకావ్యము. 'ఇతిహాస కథోద్భూత మితర ద్వా సదాశ్రయమ్' అను నాలంకారిక సూక్తి ననుసరించి

శ్లో॥ భావ మిచ్ఛతి సర్వస్య నాఽభావే కురుతే మనః
సత్యవాదీ మృదు ర్దాంతో యస్స ఉత్తమపూరుషః

అను మహాభారతోక్తికిఁ బ్రథమోదాహరణమై లోకోత్తరగుణములచేఁ బ్రపంచప్రఖ్యాతి గన్న ఉత్తమపూరుషుఁ డగు శ్రీ గాంధీమహాత్ముని జీవితసంగ్రహ మిందుఁ గథావస్తువుగా గ్రహింపఁబడినది. మహాత్యాగి యగు మహాత్ముఁడు తనసర్వస్వమునుబోలె నాత్మనుసైతము దేశారాధన కర్పించుట యిందుఁ బరమలక్ష్య మగుట నీకబ్బమున కాత్మసమర్పణనామ ముంచఁబడినది. ఈకావ్యమిట్లు వ్రాయుదు నని నేను కల నైనఁ దలంచ లేదు. ఇది దైవ విలసితము. 1943 జనవరి 30 తేది సాయంకాలము నేను మా కళాశాలనుండి వచ్చుచుండఁగా మహాత్ముఁడు దుండగుల తుపాకిగుండులకు బలి యైనాఁడను విషాదవార్త నా వీనులఁ బడెను. దాన ద్రవీభూత మగు నాహృదయంబు నుండి 'అబ్రహ్మణ్యంబబ్బా!' (తృతీయబిందువు 21) పద్య మవతరించెను. నాఁటి రేయి నిదుర పట్ట లేదు. మనస్సు మన

దిన మగు శ్రీరామనవమికి నచ్చొత్తించి తన కవితాప్రియ తను లోకమునకుఁ జూపిన శ్రీ జంధ్యాల సీతారామశాస్త్రి గారి సౌహార్ద్ర మెంతయుఁ బ్రశంసనీయము.

'సంత్యద్యాపిచ తత్ర తత్ర కవితాగోష్ఠీషు లోలా జనా:' అన్నట్లు నేఁటికిని కవితాగోష్ఠీలోలురు లేకపోలేదు. అట్టి నీ సహృదయునిపై నేఁ జెప్పిన యాశీస్సు నిట నుదాహరించి యీ విషయమిఁక విరమింతును.

ప్రీతిఁ రాము భజించువాఁడు సుగుణా
బ్ధిన్ గాంధిఁ బ్రేమించుబల్
చేతంబొప్పెడివాఁడు రామనవమిన్
శ్రీరాము సద్వృత్తి ను
ద్భూతిం గాంచినవాఁడు కోరి కృతిఁ దా
ముద్రించె జంధ్యాల శ్రీ
సీతారామయ, యీయుదారున కగున్
శ్రీవృద్ధి రాయుష్యముల్.

కార్యాంతరనిమగ్నులయ్యు నాకావ్యమును బరిశీలించి పీఠిక వ్రాసి యిచ్చిన సహృదయులు ప్రతిభాశాలులు నగు గుంటూరు హిందూ కళాశాలా ప్రధానాచార్యులు శ్రీ వల్లభజోస్యుల సుబ్బారావుగారికి నే నెంతయుఁ గృతజ్ఞుఁడను.

ఇట్లు
గ్రంథకర్త
పళ్లె పూర్ణప్రజ్ఞాచార్యులు.

దిన మగు శ్రీరామనవమికి నచ్చొత్తించి తన కవితాప్రియ తను లోకమునకుఁ జూపిన శ్రీ జంద్యాల సీతారామశాస్త్రి గారి సహృదార్య మెంతయుఁ బ్రశంసనీయము.

'సంత్యద్యాపిచ తత్ర తత్ర కవితాగోష్ఠీషు లోలా జనాః' అన్నట్లు నేఁటికిని కవితాగోష్ఠీలోలురు లేకపోలేదు. అట్టిచో నీ సహృదయునిపై నేఁ జెప్పిన యాశీస్సు నిట నుదాహరించి యీ విషయమిఁక విరమింతును.

ప్రీతిః రాముఁ భజించువాఁడు సుగుణా
ఢ్యన్ గాంధిఁ బ్రేమించుబల్
చేతంబొప్పెడివాఁడు రామనవమిః
శ్రీరాము సద్వృత్తి ను
ద్యోతింగాంచినవాఁడు కోరి కృతిఁ దా
ముద్రించె జంద్యాల శ్రీ
సీతారామయ, యీయుదారున కగుః
శ్రీవృద్ధి రాయుష్యముల్.

కార్యాంతరనిమగ్నులయ్యు నాకావ్యమును బరిశీలించి పీఠిక వ్రాసి యిచ్చిన సహృదయులు ప్రతిభాశాలులు నగు గుంటూరు హిందూ కళాశాలా ప్రధానాచార్యులు శ్రీ వల్లభజోస్యుల సుబ్బారావుగారికి నే నెంతయుఁ గృతజ్ఞుఁడను.

ఇట్లు
గ్రంథకర్త
పళ్లె పూర్ణప్రజ్ఞాచార్యులు.

పీఠిక

భారతదేశము దాస్యశృంఖలలనుండి విముక్తిఁజెందిన పరమసుముహూర్తమున మా కళాశాలయందతిశయానందమున కాటపట్టైన కార్యకలాపమునకు సూత్రధారుడు శ్రీకవిశేఖర పళ్ళె పూర్ణప్రజ్ఞాచార్యులుగారు. ఆ శుభసమయమున వీరు స్వరాజ్యలక్ష్మీపూజ నొక సంకల్పవిధానమున సంకలన మొనర్చి ఉపాధ్యాయ విద్యార్థి బృందముల సమక్షమున దేశమాత నారాధించినారు. అది మొదలుగ నీకవి హృదయ ముప్పొంగి, దేశమున స్వరాజ్యస్థాపనానంతరము విజృంభించిన పైశాచికక్రీడలవలన నార్తిచే నవయుచుండెను. అంత మహాత్మునివధ సర్వప్రపంచముతోఁబాటు వీరిని విషాద సాగరమున ముంచివైచినది. ఆ మహావిపత్సమయమున మా కళాశాలలో జరిగిన సభయందు శ్రీ ఆచార్యులవారు ముఖ్యోపన్యాస మొసగిరి. కవీశ్వరుని శోకవివశత పద్యరూపమున వెలుఁవడినది. "By thine own tears thy song must tears beget, O poet!" అను సూక్తి నిజమైనయెడల, వినువారల నశ్రుధారాపూరితులను గావించిన ఆచార్యులవారి పద్యము లెట్టి తీవ్రవేదననుండి యుద్భవించియుండునో యని యాశ్చర్యపడక తప్పదు. ఇవియే యీ ఖండకావ్యమునకు బీజములు. మాతృదేశదాస్యవిముక్తి, శోకవివశత యను రెండు బిందువులతో కేంద్రీకరించిన

పీఠిక

భారతదేశము దాస్యశృంఖలలనుండి విముక్తిఁ జెందిన పరమసుముహూర్తమున మా కళాశాలయం దతిశయానందమున కాటపట్టైన కార్యకలాపమునకు సూత్రధారుడు శ్రీకవిశేఖర పళ్ళె పూర్ణప్రజ్ఞాచార్యులుగారు. ఆ శుభసమయమున వీరు స్వరాజ్యలక్ష్మీపూజ నొక సంకల్పవిధానమున సంకలన మొనర్చి ఉపాధ్యాయ విద్యార్థి బృందముల సమక్షమున దేశమాత నారాధించినారు. అది మొదలుగ నీకవిహృదయ ముప్పొంగి, దేశమున స్వరాజ్యస్థాపనానంతరము విజృంభించిన పైశాచికక్రీడలవలన నార్తిచే నవయుచుండెను. అంత మహాత్మునివధ సర్వప్రపంచముతోఁ బాటు వీరిని విషాద సాగరమున ముంచివైచినది. ఆ మహావిపత్సమయమున మా కళాశాలలో జరిగిన సభయందు శ్రీ ఆచార్యులవారు ముఖ్యోపన్యాస మొసగిరి. కవీశ్వరుని శోకవివశత పద్యరూపమున వెలువడినది. "By thine own tears thy song must tears beget, O poet!" అను సూక్తి నిజమైనయెడల, వినువారల నశ్రుధారాపూరితులను గావించిన ఆచార్యులవారి పద్యము లెట్టి తీవ్రవేదననుండి యుద్భవించియుండునో యని యాశ్చర్యపడక తప్పదు. ఇవియే యీ ఖండకావ్యమునకు బీజములు. మాతృదేశదాస్యవిముక్తి, శోకవివశత యను రెండు బిందువులతో కేంద్రీకరించిన

లేఖినినుండి యమోఘశక్తితో వెలువడుటకు కవి శేఖరుని శేముషీప్రతిభావమే కారణము గాదు నిరంతవ్యాసంగమునను వ్యవసాయమునను ఈ కవి మహాత్ముని వైజ్ఞానికాశయములను తన జీవితమున కార్యాచరణరూప మొందించిన నిరాడంబరజీవి. తన వైదుష్యమునకు సరియైన మాతృసేవ తానును జేయుచు, మాతృభాగమైన సుఖదుఃఖములకు రెచ్చుచు కృంగుచుండు హృదయరాగమున ద్వంద్వరహస్యవేత్తయై, తాత్త్వికవిచారమున మునిగినజిజ్ఞాసువు. పూర్వప్రజ్ఞుడు రసజ్ఞుడగుట విషయవిమర్శయందు ఘనుడు. అజ్ఞాతహృదయరాజ్యమునకు సైతము కవితాదూతికలవలన మహాత్ముని బోధసుధ నందఁ జేసినకవి యీతఁ డనుటలో నతిశయోక్తి లేదు. మహాత్ముని యాత్మార్పణము వలన శ్లోకకర్శిత మయికూడ నీ కవిశేఖరునివాణి యింత సుందరమధురమగుట "కవిశుచి" యను సత్యమునకు నిరూపణము.

శ్రీ ఆచార్యులవారి కవితాశక్తిని గూర్చి విస్తరించి వ్రాయుట కిది యవకాశము కాదు. ఒక విశేషముమాత్రము విన్నవించఁ దలచితిని. ఆంగ్లేయభాషలో Metaphysical Poets అనఁబడు వారి కవితా లక్షణములు కొన్ని వీరి రచనలయందు గోచరించుచున్నవి. తాత్త్విక వైజ్ఞానిక విషయముల నలంకారములలో నిముడ్చుట, అసాధారణమగు వస్తువులను ఉపమానములలో వాడుట, ఉత్ప్రేక్షలలో నతిసాహసము. భాషాప్రయోగములో హృదయంగమమగు నిరంకుశత్వము శ్రీ ఆచార్యులవారికవితలో నాకత్యంతానం

లేఖినినుండి యమోఘశక్తితో వెలువడుటకు కవిశేఖరుని శేముషీపరిభావమే కారణము గాదు నిరంతవ్యాసంగమునను వ్యవసాయమునను ఈ కవి మహాత్ముని వైజ్ఞానికాశయములను తన జీవితమున కార్యాచరణరూప మొందించిన నిరాడంబరజీవి. తన వైదుష్యమునకు సరియైన మాతృసేవ తానును జేయుచు, మాతృభాగమైన సుఖదుఃఖములకు రెచ్చుచు కుగ్గుచుండు హృదయరాగమున ద్వంద్వరహస్యవేత్తయై, తాత్త్వికవిచారమున మునిగినజిజ్ఞాసువు. పూర్వపరిజ్ఞుడు రసజ్ఞుడగుట విషయవిమర్శయందు ఘనుడు. అజ్ఞాతహృదయరాజ్యమునకు సైతము కవితాదూతికలవలన మహాత్ముని బోధసుధ నందఁ జేసినకవి యీతఁ డనుటలో నతిశయోక్తి లేదు. మహాత్ముని యాత్మార్పణము వలన శోకకర్శిత మయికూడ నీ కవిశేఖరునివాణి యింత సుందరమధురమగుట "కవిశుచి" యను సత్యమునకు నిరూపణము.

శ్రీ ఆచార్యులవారి కవితాశక్తిని గూర్చి విస్తరించి వ్రాయుట కిది యవకాశము కాదు. ఒక విశేషముమాత్రము విన్నవింపఁ దలచితిని. ఆంగ్లేయభాషలో Metaphysical Poets అనఁబడు వారి కవితా లక్షణములు కొన్ని వీరి రచనలయందు గోచరించు చున్నవి. తాత్త్విక వైజ్ఞానిక విషయముల నలంకారములలో నిముడ్చుట, అసాధారణమగు వస్తువులను ఉపమానములలో వాడుట, ఉత్ప్రేక్షలలో నతిసాహసము. భాషాప్రయోగములో హృదయంగమమగు నిరంకుశత్వము శ్రీ ఆచార్యులవారికవితలో నాకత్యంతాన్నం

శ్రీహయగ్రీవాయ నమః

శ్రీమహాత్మనే నమః

ఆత్మసమర్పణము

(ప్రథమ బిందువు)

శ్రీరమణీమనోహరుఁడు చిత్తమునం దనుఁ బాయ లేక యె
న్నోరకముల్ వతారముల నూని భజింప,నిటున్ సురల్ జనిన్
గోర, విదేశపార్థివులకుం గను గుట్టెడుకల్మి నొప్పుమా
భారతమాతకున్ సకల భాగ్యసమేతకు మా సుమాంజలుల్

భారతమాతృదాస్యమును బాపఁగఁ గవ్యముగా సహాయధి
క్కార,మహింస్ర తాటఁజిలుకన్ జిలుకన్ విబుధుల్ స్వరాజ్యల
క్ష్మీరమ దాస్యమోక్షసుధ మేల్ మణులన్ వెదఁజల్లినట్టి మా
భారతదుగ్ధసాగరము భాసిలుతన్ బరిపంథ్యధృష్యమై 2

ఇందిర యుల్లమే పడుకటిల్లుగఁ దన్ను సుఖాబ్ధిఁ దేల్పఁ, గా
వ్యేందిర కృష్ణరాయ ధరణీంద్రునిగారవుబిడ్డ బుద్ధి నా
నందరసాధిరాజ్యము నొనర్ప శ్రీకాకుల మేలుదేవతా
వందితుఁ డాంధ్రవిష్ణువు జవంబున మా కీడు నాంధ్రరాష్ట్రమున్

శ్రీహయగ్రీవాయ నమః

శ్రీమహాత్మనే నమః

ఆత్మసమర్పణము

(ప్రథమ బిందువు)

శ్రీరమణీమనోహరుఁడు చిత్తమునం దనుఁ బాయ లేక యె
న్నోరకముల్ వతారముల నూని భజింప,నిటన్ సురల్ జనిన్
గోర, విదేశపార్థివులకుం గను గుట్టెడుకల్మి నొప్పుమా
భారతమాతకున్ సకలభాగ్యసమేతకు మా సుమాంజలుల్

భారతమాతృదాస్యమును బాపఁగఁ గవ్వముగా సహాయధి
క్కార,మహింస త్రాటఁ జిలుకన్ జిలుకన్ విబుధుల్ స్వరాజ్యల
క్ష్మీరమ దాస్యమోక్షసుధ మేల్మణులన్ వెడఁజల్లినట్టి మా
భారతదుగ్ధసాగరము భాసిలుతన్ బరిపంథ్యధృష్యమై 2

ఇందిర యుల్లమే పడుకటిల్లుగఁ దన్ను సుఖాబ్ధిఁ దేల్పఁ, గా
వ్యేందిర కృష్ణరాయ ధరణీంద్రునిగారపుబిడ్డ బుద్ధి నా
నందరసాధిరాజ్యము నొనర్ప శ్రీకాకుల మేలుదేవతా
వందితుఁ డాంధ్రవిష్ణువు జవంబున మా కిడు నాంధ్రరాష్ట్రమున్

పెద్ద యహింస యస్త్ర మఁట పేర్వడువీరులమారణాస్త్రముల్
నిద్దుర వుచ్చి రాజ్యరమణిం గొనివచ్చినగాంధి నెన్నెదన్. 7

బీఁటల్ వాఱి శిరంబులుం బగులఁగా భీతిల్ల కుల్లంబునన్
లాటీపోటులదప్పి రక్తఝురు లొల్కం జేసి చల్లార్చుచున్
గాటంబౌ సడి సైఁచి ప్రాణబలులన్ గారామహాశక్తి యా
రాటం బూడ్చినత్యాగమూర్తులకు వీరస్వర్గ మేపారుతన్. 8

క్రమదూరంబు స్వరాజ్య, మొప్పదు స్వతంత్రత్వంబిసీ! దేశభ
క్తి మహాదోషము, మేటితప్పిదము 'వందేమాతరం' గాంధిటో
పి మహానర్థము, నౌపరిభుత్వమును మార్పింపంగనౌ పోరిలో
శ్రీమలన్ సైచిన దేశబాంధవుల కస్మద్భక్తిపుష్పాంజలుల్

తొల్లి సుధాపరిదానమున దుస్త్యజదాస్యము మాతృదేవికిం
ద్రెళ్ళఁగఁ జేసినట్టి కులదీపకుఁడౌ గరుడుండు వోలె బల్
మల్లులుఁ ద్యాగులై భరతమాతృ మహాదృఢదాస్యశృంఖలా
వల్లులఁ ద్రెంచినట్టి గుణవంతులఁ గొల్తును దేశభక్తులన్. 10

కలవారేనియు లేనివారె భువికింగాకున్న లే కుండియుం
గలవారే నిజమాతృదాస్యమునకై కాయంబు నర్పించుచో;
కలఁడో! లేఁడో! యటంచువ్యర్థమగువాగ్వాదంబు మాకేటికిన్
గలవాఁడే యని మ్రొక్కువాఁడ సుభటాగ్రభ్రాజినేతాజికిన్.

చరకాచక్రముఁ దాల్చి ఖద్దరునె దీక్షం గట్టుచున్, గాంధి దే
వర గా నెంచి స్వరాజ్యమంత్రి మెద నావర్తించుచున్ దేశను
స్థిరదాస్యంబు నణంప వల్లభులకుం జేదోడు వాదోడులై
చెఱలం జొచ్చినవీరకాంతల 'నమస్తే' యంచుఁ బూజించెదన్.

పెద్ద యహింస యస్త్ర మఁట పేర్వడువీరులమారణాస్త్రముల్
నిద్దుర వుచ్చి రాజ్యరమణిం గొనివచ్చినగాంధి నెన్నెదన్. 7

బీఁటల్ వాఱి శిరంబులుం బగులఁగా భీతిల్ల కుల్లంబునన్
లాటీపోటులదప్పి రక్తఝరు లొల్కం జేసి చల్లార్చుచున్
గాటంబౌ సడి సైఁచి ప్రాణబలులన్ గారామహాశక్తి యా
రాటం బూడ్చినత్యాగమూర్తులకు వీరస్వర్గ మేపారుతన్. 8

క్రమదూరంబు స్వరాజ్య, మొప్పదు స్వతంత్రత్వంబిసీ! దేశభ
క్తి మహాదోషము, మేటితప్పిదము 'వందేమాతరం' గాంధిటో
పి మహానర్థము, నౌపరిభుత్వమును మార్పింపంగ నౌ పోరిలో
శ్రమలన్ సైచిన దేశబాంధవుల కస్మద్భక్తిపుష్పాంజలుల్

తొల్లి సుధాపరిదానమున దుస్త్యజదాస్యము మాతృదేవికిం
ద్రెళ్ళఁగఁ జేసినట్టి కులదీపకుఁడౌ గరుడుండు వోలె బల్
మల్లులఁ ద్యాగులై భరతమాతృ మహాదృఢదాస్యశృంఖలా
వల్లులఁ దెంచినట్టి గుణవంతులఁ గొల్తును దేశభక్తులన్. 10

కలవారేనియు లేనివారె భువికింగాకున్న లే కుండియుం
గలవారే నిజమాతృదాస్యమునకై కాయంబు నర్పించుచో;
కలఁడో! లేఁడో! యటంచువ్యర్థమగువాగ్వాదంబు మా కేటికిన్
గలవాఁడే యని మ్రొక్కువాఁడ సుభటాగ్రభ్రాజినేతాజికిన్.

చరకాచక్రముఁ దాల్చి ఖద్దరు నె దీక్షం గట్టుచున్, గాంధి దే
వర గా నెంచి స్వరాజ్యమంత్రి మెద నావర్తించుచున్ దేశను
స్థిరదాస్యంబు నణంప వల్లభులకుం జేదోడు వాదోడులై
చెఱలం జొచ్చినవీరకాంతల 'నమస్తే' యంచుఁబూజించెదన్.

యతనమా! దేశభక్తుల కప్పగింత
మనమహాత్ముని యాత్మసమర్పణంబు. 27

నీపయిం బ్రేమ నీకావ్యరూప మూని
దేశభక్తుఁడ! వలచె గాంధీజి నిన్ను
ఊఁఅడిల్లి మహాత్మవియోగమునకు
దారిఁ జూపింపవయ్య నీవారి కెల్ల. 28

పెద్దను వృద్ధవివాహం
బద్దిర! నామెడకుఁ గట్ట నగునే! యంచున్
గద్దింపకుమా కబ్బపు
ముద్దియఁ గొనువార లమరమూర్తులు సుకృతీ! 29

కవితాసంజీవనిచేఁ
గవులు పునర్జీవితులను గాఁ బొనరింతుర్
భువి మృతులనె; కృతికన్యా
నవపాణిగ్రహణ మబ్బునా? యలఁతులకున్. 30

పాణిగృహీతియుఁ బోలెన్
బాణిగృహీతయును బోలెఁ బరమసుఖంబీ
ర్రాణి ఘటియించు గాంధీ
ప్రాణసమానునకు దేశభక్తా! నీకున్। 31

ఈయ బహూకృతీచ్ఛమెయి నిక్కృతి సత్కృతిపాత్రి! ఈకథా
నాయకులౌ మహాత్ములకు నచ్చిననెచ్చెలి వోట నాంధ్రభూ
నాయకమాళి వోటఁ దగునాథుఁడ వాత్మసమర్పణంబు నో
శ్రీయుత! కొన్నమ దీని నొక చిహ్నముగాఁ దమ దేశసేవకున్.

యతనమా! దేశభక్తుల కప్పగింత
మనమహాత్ముని యాత్మసమర్పణంబు. 27

నీపయిం బ్రేమ నీకావ్యరూప మూని
దేశభక్తుఁడ! వలచె గాంధీజి నిన్ను
ఊఁఅడిల్లి మహాత్మవియోగమునకు
దారిఁ జూపింపవయ్య నీవారి కెల్ల. 28

పెద్దను వృద్ధవివాహం
బద్దిర! నామెడకుఁ గట్ట నగునే! యంచున్
గద్దింపకుమా కబ్బపు
ముద్దియఁ గొనువార లమరమూర్తులు సుకృతీ! 29

కవితాసంజీవనిచేఁ
గవులు పునర్జీవితులను గాఁ బొనరింతుర్
భువి మృతులనె; కృతికన్యా
నవపాణిగ్రహణ మబ్బునా? యలఁతులకున్. 30

పాణిగృహీతియుఁ బోలెన్
బాణిగృహీతయునుబోలెఁ బరమసుఖంబీ
రాణి ఘటియించు గాంధీ
ప్రాణసమానునకు దేశభక్తా! నీకున్। 31

ఈయ బహూకృతీచ్ఛ మెయి నిక్కృతి సత్కృతిపాత్రి! ఈకథా
నాయకులౌ మహాత్ములకు నచ్చిననెచ్చెలి వోట నాంధ్రభూ
నాయకమాళి వోటఁ దగునాథుఁడ వాత్మసమర్పణంబు నో
శ్రీయుత! కొన్మ దీని నొక చిహ్నముగాఁ దమ దేశసేవకున్.

జీకృతి కాత్మసమర్పణ
కీకరణిఁ గథాక్రియము కృతీశా! వినుమా. 36

* * *

జనియించినాఁడు ఘూర్జరమున నది స్వీయ
జనిచేతఁ బుణ్యదేశమ్ము గాఁగ
నేరిచినాఁ డాధునికపద్ధతిగ విద్య
సమకాలికులమానసములఁ ద్రిప్ప
గేస్తయినాఁడు శ్రీకస్తూరిబాయి
యర్థాంగియై నడువగా నడుగుజాడ
వెలిఁగినాఁ డంబరవీథి సూర్యుఁడు వోలె
ఆదర్శనాయకుండై ధరిత్రి
శపథ మొనరించినాఁడు దేశమును దాస్య
ముక్త మొనరింప స్వాతంత్ర్యమును గడింప
ప్రతిన నెఱవేర్చెఁ దనదుజీవితమునందె
సిద్ధసంకల్పుఁ డతిధన్యజీవి గాంధి. 37

బాల్య మాదిగ నింటను బైటఁ బాఠ
శాలల విదేశముల మహాసంకటముల
నీతి నియమంబులను సత్యనిష్ఠ దప్పు
కుండ వర్తించినట్టిధీరుండు గాంధి. 38

మద్యసంసేవనంబును మాంసభుక్తి
తప్పుగానట్టిదేశానఁ దా వసించి
ముట్ట నీరెంటి నని యొట్టు పెట్టి ప్రతినఁ
దీర్చినట్టి మహాజితేంద్రియుఁడు గాంధి. 39

జీకృతి కాత్మసమర్పణ
కీకరణిఁ గథాక్రమము కృతీశా! వినుమా. 36

* * *

జనియించినాఁడు ఘూర్జరమున నది స్వీయ
జనిచేతఁ బుణ్యదేశమ్మె గాఁగ
నేరిచినాఁ డాధునికపద్ధతిగ విద్య
సమకాలికులమానసములఁ ద్రిప్ప
నేస్తయినాఁడు శ్రీకస్తూరిబాయి
యర్ధాంగియై నడువగా నడుగుజాడ
వెలిఁగినాఁ డంబరవీథి సూర్యుఁడు వోలె
ఆదర్శనాయకుండై ధరిత్రి
శపథ మొనరించినాఁడు దేశమును దాస్య
ముక్త మొనరింప స్వాతంత్ర్యమును గడింప
ప్రతిన నెఱవేర్చెఁ దనదుజీవితమునందె
సిద్ధసంకల్పుఁ డతిధన్యజీవి గాంధి. 37

బాల్య మాదిగ నింటను బైటఁ బాఠ
శాలల విదేశముల మహాసంకటముల
నీతి నియమంబులను సత్యనిష్ఠ దప్పు
కుండ వర్తించినట్టిధీరుండు గాంధి. 38

మద్యసంసేవనంబును మాంసభుక్తి
తప్పుగానట్టిదేశానఁ దా వసించి
ముట్ట నీరెంటి నని యొట్టు పెట్టి ప్రతినఁ
దీర్చినట్టి మహాజితేంద్రియుఁడు గాంధి. 39

జంపపుంగోఁతగాఁగ నూఱటము లేక
గాంధి ఏకాకుఁ జెంది యిక్కరణిఁ దలఁచె 43

కోరను రాజభోగములఁ గోరను స్వర్గసుఖం బొకింతయున్
గోరను బ్రహ్మలోకమును గోరను బో! అపునర్భవంబ యేన్
గోరుదుఁ గట్టు గుడ్డ తినఁ గూడును లేక దరిద్రదేవతా
క్రూరదృగగ్నిపాతములకున్ గుఱియౌ ప్రజ నుద్ధరింపఁగన్.

'మానుషంచ' యటన్న యామ్నాయసూక్తి
మానసంబున నెంచి ప్రమాణ మూనె
ఆత్మ మానవసేవ గీతాధ్యయనము
తత్త్వవచనము జీవితాదర్శములుగ. 45

ఏ మొడ జన్మ మిచ్చెఁ బరమేశ్వరుఁ డచ్చటఁ దోడివారికిన్
సాయము చేయలేనినరు జన్మము వోలె ధరిత్రి క్రములున్
దోయధులున్ భరంబు లని తోఁచవు చేసెద నే దరిద్రనా
రాయణసేవ, దానికి స్వరాజ్యము ముందరగా గణింపనో.

ఎక్కడ నేనియుఁ గలదే
అక్కట! ఒకజాతిమీఁద నధికారము వే
ఱొక్కటి సేయుట తగదీ
షక్కి నివార్యంబు న్యాయపథ మేర్పడనో. 47

కలుషవారణ బద్ధకంకణల్ గంగాది
పుణ్యస్రవంతుల పుట్టినిల్లు
ధర్మసంస్థాపనార్థముగావతీర్ణులౌ
రామకృష్ణులకు నాధామసీమ

జంపపుంగోఁతగాఁగ నూఱటము లేక
గాంధి పీకాకుఁ జెంది యిక్కరణిఁ దలఁచె 43

కోరను రాజభోగములఁ గోరను స్వర్గసుఖం బొకింతయున్
గోరను బ్రహ్మలోకమును గోరను బో! అపునర్భవంబ యేన్
గోరుదుఁ గట్టు గుడ్డ తినఁ గూడును లేక దరిద్రదేవతా
క్రూరదృగగ్నిపాతములకున్ గుఱియౌ ప్రజ నుద్ధరింపఁగన్.

'మానుషంచ' యటన్న యామ్నాయసూక్తి
మానసంబున నెంచి ప్రమాణ మూని
ఆత్మ మానవసేవ గీతాధ్యయనము
తత్త్వవచనము జీవితాదర్శములుగ. 45

ఏ మొదట జన్మ మిచ్చెఁ బరమేశ్వరుఁ డచ్చటఁ దోడివారికిన్
సాయము చేయలేనినరు జన్మము వోలె ధరిత్రి క్రిములున్
దోయధులున్ భరంబు లని తోఁచవు చేసెద నే దరిద్రనా
రాయణసేవ, దానికి స్వరాజ్యము ముందరగా గణింపనే.

ఎక్కడ నేనియుఁ గలదే
అక్కట! ఒకజాతిమీఁద నధికారము వే
ఱొక్కటి సేయుట తగ దీ
ఢక్కి నివార్యంబు న్యాయపథ మేర్పడనే. 47

కలుషవారణ బద్ధకంకణల్ గంగాది
పుణ్యస్రవంతుల పుట్టినిల్లు
ధర్మసంస్థాపనార్థముగావతీర్ణులౌ
రామకృష్ణులకు నా రామసీమ

'భారతమునకు దాస్య మేపాపఫలమొ!'
అంటివా సంశయముఁ దీర్చు చుంటి వినుము! 52

నన్నున్ భారతమాతగాఁ దెలియుమన్నా! యొక్కకాలంబునం
దౌన్నత్యంబు వహించి నా తపము నేనై యున్నికం జెందితిన్
విన్నా విప్రుని వృత్రహత్య యఘమై వెంటాడ స్వర్గేందిరన్
బున్నెంపున్ గనిఁ బాసి వేల్పుదొర యంభోజంబునన్ దాఁగుటల్

అత్తఱి రాజులేమిఁ ద్రిదశాలయలక్ష్మి విషణ్ణచిత్తయై
తత్తఱమందుచుండ విబుధప్రవరుల్ నహుషున్ శతక్రతున్
క్రొత్తమహేంద్రుఁ జేసి తమకున్ బతియై దివి నేల వేఁడఁగాఁ
బెత్తనమున్ వహించి పృథివీపతి రాజ్య మొనర్చెఁ జెప్పనన్

నవ్వులాటలకు నే నొక్కనాఁడు స్వర్గ
లక్ష్మితో నంటి సరససల్లాపగోష్ఠి
మర్త్యు లగుదురొ ? యధికు లమర్త్యు లొక్కొ !
నాఁ దదాధిక్యముం జాటు నామ మనియె. 55

(భారతి)

చిరజీవిత యధికతకుం
బరమావధి యౌని కాక పరమార్చ్య మగున్
సురతాణి! వినవె ? 'పాపీ
చిరాయు'వంచుం గదా విశిష్టోక్తిమహిన్. 56

(స్వర్గలక్ష్మి)

ఉన్నతస్థానమె యమర్త్యు లుత్తము లని
చాటుచుండంగఁ జర్చింప నేటి కింక

‘భారతమునకు దాస్య మేపాపఫలమొ!’
అంటి వా సంశయముఁ దీర్చు చుంటి వినుము! 52

నన్నుఁ భారతమాతగాఁ దెలియుమన్నా! యొక్కకాలంబునం
దౌన్నత్యంబు వహించి నా కుపమ నేనై యున్నికం జెందితిన్
విన్నా వీవును వృత్రహత్య యఘమై వెంటాడ స్వర్గేందిరన్
బున్నెంపున్ గనిఁ బాసి వేల్పుదొరయుంభోజంబునన్ దాఁగుటల్

అత్తఱి రాజులేమిఁ ద్రిదశాలయలక్ష్మి విషణ్ణచిత్తయై
తత్తఱ మందుచుండ విబుధప్రవరుల్ నహుషున్ శతక్రతున్
క్రొత్తమహేంద్రుఁ జేసి తమకుం బతియై దివి నేల వేఁడఁగాఁ
బెత్తనముం వహించి పృథివీపతి రాజ్య మొనర్పఁ జొచ్చినన్

నవ్వటాలకు నే నొక్కనాఁడు స్వర్గ
లక్ష్మితో నంటి సరససల్లాపగోష్ఠి
మర్త్యు లగుదురో? యధిపు లమర్త్యలోకా!
నాఁ దదాధిక్యముం జాటు నామ మనియె. 55

(భారతి)

చిరజీవిత యధికతకుఁ
బరమావధి యౌని కాకి పరమార్చ్య మగున్
సురరాణి! వినవె? ‘పాపీ
చిరాయు’ వంచుం గదా విశిష్టోక్తిమహిన్. 56

(స్వర్గలక్ష్మి)

ఉన్నతస్థానమె యమర్త్యు లుత్తము లని
చాటు చుండఁగఁ జర్చింప నేటి కింక

నయనంబులందు నానందాశ్రువులె గాని
కన్నీరు మఱి దేనఁ గాన రచట
ప్రియురాండ్రకౌఁగిళ్ళఁ బ్రిదులుతాపమె గాని
పెఱతాపముల కందుఁ దెరువు లేదు
పొలయుల్కచే నొత్తిగిలుటలే గాని యు
క్కడ దీర్ఘవిప్రయోగములు సున్న
ఎద భోగములఁ గోరు నెలప్రాయమే గాని
బాల్యంబు ముదిమి యాపద్ల లేవు.

మంచిచదలేటి పసిఁడితామరలమీఁది
గాలి పొలయంగ, వెన్నెల గాయుచుండ,
నందనోద్యానవీథి నానందపడక
కోరు భూలోకఘోరాఘకూప మెవఁడు ? 62

(భారతి)

చిక్కులపుట్టిని ల్లయిన చెడ్డచెడారమె మర్త్యదేహ మా
నిక్కము, భారతావని జనించిమృతించినఁ జాలు నొక్కనాఁ
డొక్కక్షణంబు భక్తిజలజోదరు ధ్యానమొనర్ప మోక్షముం
దక్కఁ గొనండె? విష్ణువు నెదన్ మఱపించెడు భోగమేటికిన్

పీల్చి యింద్రియములఁ బిప్పిఁ జేసి
యాగపుణ్యాలఁ జెఱచుమీభోగభూమి
కర్మముల దేవదేవునికరుణ నిత్య
భోగములఁ గూర్చుమాకర్మభూమి కెనయె ! 64

నయనంబులందు నానందాశ్రువులె గాని
కన్నీరు మఱి దేనఁ గాన రచట
ప్రియురాండ్రకౌఁగిళ్ళఁ బ్రిదులుతాపమె గాని
పెఱతాపముల కందుఁ దెరువు లేదు
పొలయుల్కచే నొత్తిగిలుటలే గాని యు
క్కడ దీర్ఘవిప్రయోగములు సున్న
ఎద భోగములఁ గోరు నెలప్రాయమే గాని
బాల్యంబు ముదిమి యాపజ్జ లేవు.

మంచిచదలేటి పసిఁడితామరలమీఁది
గాలి పొలయంగ, వెన్నెల గాయుచుండ,
నందనోద్యానవీథి నానందపడక
కోరు భూలోకఘోరాఘకూప మెవఁడు ? 62

(భారతి)

చిక్కులపుట్టినిల్లయిన చెడ్డచెడారమె మర్త్యదేహ మా
నిక్కము, భారతావని జనించిమృతించినఁ జాలు నొక్కనాఁ
డొక్కక్షణంబు భక్తిజలజోదరు ధ్యానమొనర్ప మోక్షముం
దక్కఁ గొనండె? విష్ణువు నెదన్ మఱపించెడు భోగ మేటికిన్

కీల్చి యింద్రియములఁ బిప్పి పిప్పిఁ జేసి
యాగపుణ్యాలఁ జెఱచుమీభోగభూమి
కర్మముల దేవదేవునికరుణ నిత్య
భోగములఁ గూర్చుమాకర్మభూమి కెనయె ! 64

(భారతి దీనముగా)

తల్లీ! నవ్వుచు నన్నుదాని కిటు సంతాపంబునన్ శాప మీ
నుల్లం బాయెనె? యెట్టు లోర్తుఁ బరదాస్యోగ్రార్తి రామాదిభూ
భృల్లోకాదృత కీర్తిశీక్షు తగునే యీనాకు? నా కేశసం
పల్లక్ష్మీ! కరుణించి శాపము మరల్పం జేయవే? మ్రొక్కెదన్

(స్వర్గలక్ష్మి)

పాప మొనర్చితిన్ బరమ పావని! భారతమాత! నీ కిటుల్
శాప మొసంగి, మించెను విచారము పీడు కలిన్ మదుక్తమౌ
శాపము స్వల్పకాల ముపచర్యము పిమ్మట దాస్యశృంఖలా
పాపము తావకీన ముపరోధముఁ బాపుదురమ్మ నీసుతుల్.

ఘనులు స్వతంత్రతాప్రియులు కారణజన్ములు లోకబాంధవు
ల్వినుతులు దేశభక్తులు వివేకధురీణులు దేవదాసలాం
ఛనులు మహాత్ములైనతనుజన్ములమూలమునన్ మహోన్నతి
స్థనియెదు దాస్య మీఁగెదవుగాక చలింపకుమమ్మ భారతీ!
అనుచు నన్నూఱడించి యాయమ్మ చనియెఁ
గుడిచి కూర్చున్నదాని కీబెడద వచ్చె
కలఁచఁ జన దన్యమనసు నవ్వులకు నేని
కొడుక! తచ్ఛాపఫల మిప్డు కుడుచుచుంటి 72
మసి యొనర్పఁగ నాదు బానిసతనంబు
యతన మొనరించుచున్నారు సుతులు నేఁడు
వత్స! నూతనశక్తి నీవలన దాస్య
ముక్తి యా నట్టిలక్షణమ్ములు తనర్చ 73

(భారతి దీనముగా)

తల్లి! నవ్వుచు నన్నదాని కిటు సంతాపంబునన్ శాప మీ
నుల్లం బాయెనె? యెట్టు లోర్తుఁ బరదాస్యోగ్రార్తి రామాదిభూ
భృల్లోకాదృత కీర్తికిన్ తగునె యీనాకు? నా కేశసం
పల్లక్ష్మీ! కరుణించి శాపము మరల్పం జేయవే? మ్రొక్కెదన్

(స్వర్గలక్ష్మి)

పాప మొనర్చితిన్ బరమ పావని! భారతమాత! నీ కిటుల్
శాప మొసంగి, మించెను విచారము పీడు కలిన్ మదుక్తమౌ
శాపము స్వల్పకాల ముపచర్యము పిమ్మట దాస్యశృంఖలా
రూపము తావకీన ముపరోధముఁ బాపుదురమ్మ నీసుతుల్.

ఘనులు స్వతంత్రతాప్రియులు కారణజన్ములు లోకబాంధవు
ల్వినుతులు దేశభక్తులు వివేకధురీణులు దేవదాసలాం
ఛనులు మహాత్ములైనతనుజన్ములమూలమునన్ మహోన్నతి
గ్గనియెదు దాస్య మీఁగెదవుగాక చలింపకుమమ్మ భారతీ!

అనుచు నన్నాడించి యాయమ్మ చనియెఁ
గుడిచి కూర్చున్నదాని కీబెడద వచ్చె
కలఁచెఁ జన దన్యమనను నవ్వులకు నేని
కొడుక! తచ్ఛాపఫల మిప్డు కుడుచుచుంటి 72
మసి యొనర్పఁగ నాదు బానిసతనంబు
యత్న మొనరించుచున్నారు సుతులు నేఁడు
వత్స! నూతనశక్తి నీవలన దాస్య
ముక్తి యీ నట్టిలక్షణమ్ములు తనర్చు 73

అట్టిభారతలక్ష్మివా ? అమ్మ ! యెన్ని
నాళ్ళ కగుపించితివి వందనములు తల్లి
ఎగిరె మువ్వన్నె జెండా యదే యశోక
ధర్మచక్రాంకపుటానవాల్ ధన్యతముఁడ 77

నమ స్తేఽంగవంగాది దేశై ర్విశాలే
సమస్తై శ్చ సస్యై ర్జనాధారభూతే
నమ స్తే బ్ధిభిః పర్వతై ర్దుర్గమార్గే।
నదీభి ర్మహార్ఘ్యాశ్రిమైః పుణ్యభూమే ! 78

జనని ! నీదయ కలుగ నసాధ్యమేమి ?
కంటఁ దడిఁ బెట్టఁ బోకు మోపంటవలఁతి !
లోకమాన్యులు నీసుతుల్ నాకుఁ గలరు
తోడు, నీదాస్యశృంఖలఁ ద్రుంచివైతు 79

అని పునఃపునరభివాదనాదికముల
మాతృదేవిపదంబుల మౌళిఁ జేర్చి
లేచి కను విప్ప నెవ్వరు లేరు, కోళ్ళు
కొక్కొరోకో యటంచును గూయుచుండె 80

విస్మయంపడె నిది యేమి వింత యనుచుఁ
గలయొ ! నిక్కమొ ! యని మదిఁ గలవరపడె
మంచి దేమైన నగుఁ గాక మాతృదాస్య
బంధముం ద్రెంతు నని గాంధి పట్టు పట్టె 81

అట్టిభారతలక్ష్మివా ? అమ్మ ! యెన్ని
నాళ్ళ కగుపించితివి వందనములు తల్లి
ఎగిరె మువ్వన్నె జెండా యదే యశోక
ధర్మచక్రింపుటానవాల్ ధన్యతముఁడ 77

నమ స్తేఽంగవంగాది దేశై ర్విశాలే
సమస్తై శ్చ సస్యై ర్జనాధారభూతే
నమ స్తే ద్విభిః పర్వతై ర్దుర్గమార్గే।
నదీబి ర్మహార్ఘ్యాశ్రిమైః పుణ్యభూమే ! 78

జనని ! నీదయ కలుగ నసాధ్యమేమి ?
కంటఁ దడిఁ బెట్టఁ బోకు మోపంటువలఁతి !
లోకమాన్యులు నీసుతుల్ నాకుఁ గలరు
తోడు, నీదాస్యశృంఖలఁ ద్రుంచివైతు 79

అని పునఃపునరభివాదనాదికముల
మాతృదేవిపదంబుల మౌళిఁ జేర్చి
లేచి కను విప్ప నెవ్వారు లేరు, కోళ్ళు
కొక్కొరో కో యటంచును గూయుచుండె 80

విస్మయంపడె నిది యేమి వింత యనుచుఁ
గలయొ ! నిక్కమొ ! యని మదిఁ గలవరపడె
మంచి దేమైన నగుఁ గాక మాతృదాస్య
బంధముం ద్రెంతు నని గాంధి పట్టు పట్టె 81

శ్రీహయగ్రీవాయ నమః

శ్రీమహాత్మనే నమః

ఆత్మసమర్పణము

(ద్వితీయ బిందువు)

శ్రీమదలమేలు మంగా
స్వామి పదాంభోజ నిరత! సౌభాగ్యయుతా!
ధీమహితా! నవకవితా
భామాగుణరక్త! దేశభక్తా! వినుమా 1

నిద్దురపోఁడు గాంధి జననీదృఢదాస్యము రూపుమాపఁగా
నెద్దియుపాయమా! యనుచు నెప్పుడు యోచనచేయుచుండు నా
ప్రొద్దుటిస్వప్నగాథ తలపోయు గగుర్గొను భారతాంబికా
పద్దశ తీఱునా? యనుఁ దపం బొనరించుఁ బ్రతిజ్ఞఁ దీర్పఁగన్.

ఆనాఁటి దేశనాయకు
లై నెగడిన గోక్లెముఖ్యులౌ ధీరుల నె
య్యాన గడిదేటి శ్రీరా
మానుగ్రహపాత్రుఁ డాతఁ డధిపుం డాయెన్. 3

శ్రీహయగ్రీవాయ నమః

శ్రీమహాత్మనే నమః

ఆత్మసమర్పణము

(ద్వితీయ బిందువు)

శ్రీమదలమేలు మంగా
స్వామి పదాంభోజ నిరత! సౌభాగ్యయుతా!
ధీమహితా! నవకవితా
భామాగుణరక్త! దేశభక్తా! వినుమా 1

నిద్దురవోఁడు గాంధి జననీదృఢదాస్యము రూపుమాపఁగా
నెద్దియుపాయమా! యనుచు నెప్పుడు యోచన చేయుచుండు నా
ప్రొద్దుటిస్వప్నగాథ తలపోయు గగుర్గొను భారతాంబికా
పద్దశ తీఱునా? యనుఁ దపం బొనరించుఁ బ్రతిజ్ఞఁ దీర్పఁగన్.

ఆనాఁటి దేశనాయకు
లై నెగడిన గోక్లెముఖ్యులౌ ధీరుల నె
య్యాన గడిదేటి శ్రీరా
మానుగ్రహపాత్రుఁ డౌతఁ డధికుం డాయెన్. 3

దిల కనె నన్నుఁ జూడఁ జనుదెంచితివా? యని; శోకవార్ధిమ
గ్నులయిరి వార లిర్వురును గొండక సేపు కవుంగిలించుచున్ 8

పొగిలెఁ బ్రభుపట్టిఁ దల దూర్చి మిగుల గాంధి
ప్రభువు విలపించెఁ జేతులఁ బ్రామి యతని
ఒక్కయఱగంట కాల మీఘటిక నడవ
శక్తిగోల్పోయెఁ బ్రభు వన సాగె వెజ్జ 9

తిలకు చేఁ దాఁకి పావను సలిపి కంటి
నీట నభిషిక్తుఁ గావించి నేఁటినుండి
నాయకుఁడు గాంధి యనియె జనంబుతోడ
సంక్రమింపంగఁ జేసి స్వాశక్తు లెల్ల. 10

అది యద్భుత, మది దైవిక
మది రామద్వయసమాగమాభము, ముఖ్యం
బది యన్యోన్యవిభేదా
స్పదనాయకయుగళ మేకభావం బగుటన్ 11

భారతమందునం బరమపావనఘట్టము భిన్నభిన్న మా
కారము గల్గునాపగలుగంగ కళిందజ చేరు దేశ, మా
తీర విరుద్ధభావములఁ దెల్పెడునిద్దఱు దేశనాయకుల్
కూరిమి నైకమత్యమునకున్ దొరఁకొన్న మహాప్రదేశమున్

సవితకడనుండి దివసావసానమందు
అధిక తేజంబు గొని వెల్గునగ్నివోలె
తిలకుకడనుండి దివ్యశక్తిన్ గ్రహించి
అధికముగ వెల్గె గాంధీమహాత్ముఁ డపుడు 13

దిల కనె నన్నుఁ జూడఁ జనుదెంచితివా? యని; శోకవార్ధిమ
గ్ను లయిరి వార లిర్వురునుగొండక సేపు కవుంగిలించుచున్ 8

పొగిలెఁ బ్రభుపాట్టఁ దల దూర్చి మిగుల గాంధి
ప్రభువు విలపించెఁ జేతులఁ బ్రామి యతని
ఒక్కయఱగంట కాల మీపక్క నడవ
శక్తిగోల్పోయెఁ బ్రభు వన సాగె వెజ్జు 9

తిలకు చేఁ దాఁకి పావను సలిపి కంటి
నీట నభిషిక్తుఁ గావించి నేఁటినుండి
నాయకుఁడు గాంధి యనియె జనంబుతోడ
సంక్రమింపంగఁ జేసి స్వాశక్తు లెల్ల. 10

అది యద్భుత, మది దైవిక
మది రామద్వయసమాగమాభము, ముఖ్యం
బది యన్యోన్యవిభేదా
స్పదనాయకయుగళ మేకభావం బగుటన్ 11

భారతమందునం బరమపావనఘట్టము భిన్నభిన్న మా
కారము గల్గునాపగలుగంగ కళిందజ చేరు దేశ, మా
తీరె విరుద్ధభావములఁ దెల్పెడునిద్దఱు దేశనాయకుల్
కూరిమి నైకమత్యమునకున్ దొరఁకొన్న మహాప్రదేశమున్

సవితకడనుండి దివసావసానమందు
అధిక తేజంబు గాని వెల్గునగ్నివోలె
తిలకుకడనుండి దివ్యశక్తిఁ గ్రహించి
అధికముగ వెల్గె గాంధీమహాత్ముఁ డపుడు 13

వైనన్ శాంతమునకో మహోత్కృష్ట [illegible] క్షేపకోటిక్ సమా
ధానశక్తిని [illegible] ద్రవ్యమున్ సలిపి సిద్ధాంతించె స్వోపజ్ఞమున్

వాదిబలమున [illegible] గెల్పునప్పుడు గాక
సమ్మకము లేదు [illegible] కీ
వాంఛితార్థ [illegible] సిద్ధి [illegible]
నేకమయి గాంధి [illegible] పుణ్యమూర్తి మనుచు 18

సాంగోపాంగ [illegible] నా
మంగళకర శాంతి [illegible] సాగింపన్
సింగి ప్రతిక్రియ [illegible]
భంగమనోరథు [illegible] భారతీయులన్ 19

సాత్త్విక గాన [illegible] మీరి యరాతికి సేవఁ గొలువ,
చిత్తము [illegible] ఘనోపలభ్యమౌ
శక్తి. వినిమితి [illegible] గలిగె, గల్గ [illegible] రాజ [illegible]
గోత్రుడు [illegible] ఘోషలు [illegible] తాంత్రికుల్

రండీ! భారతపుత్రులార! రండీ! మాతృత్రాణమున్
[illegible] మాతృదాస్య శృంఖలల్
ఖండింపుఁడు [illegible] బూని శాంతశక్తికిన్
రండీ! యీయుధమునకై [illegible] రాజ్యముదోఁచింపుఁడీ

ఏజనయిత్రి గర్భమున [illegible] నారమో
ఏజనయిత్రి [illegible] మొయి [illegible] పెంచినారమో
ఆజనయిత్రి [illegible] దాస్య శృంఖలల్
తేజునఁ ద్రుంచఁ బోవ్వడని దేబెలు భూమికి భారజీవనుల్

చైనన్ శాంతిమునకో మహాత్ముండుతదీయమాక్షేపకోటిన్ సమా
ధానశ్రేణి నిరుత్తరమున్ సలిపి సిద్ధాంతించె స్వపక్షమున్

వాదిబలమున [illegible] గెల్పువచ్చుట గాక
సమ్యక్రమము లేని [illegible] దీని
వాంఛితార్థ[illegible]
నేత వయి గాంధి మహాపురుషా [illegible] మనుము 18

సాంగోపాంగ[illegible]
మంగళకర శాంతి[illegible] మహో సాగింపన్
నింగి ప్రతిధ్వని[illegible]
భంగమునొం[illegible] భారతజనులన్ 19

సూత్రము గాంధీ [illegible] మేధ యనాటికి నేనిట గోరునా,
చిత్తము [illegible] తా, [illegible]
[illegible]. [illegible], [illegible]
[illegible] దాస్యశృంఖలల్

రండీ! భారతపుత్రులార! [illegible]! రండీ! మాతృత్రాణమున్
ఖండాఖండ [illegible] మాతృదాస్యశృంఖలల్
ఖండింపుడు [illegible] బూని శాంతాత్మకన్
రండీ! [illegible] రాం[illegible] డోజింపుడీ

ఏజనయిత్రి గర్భ[illegible] గడ్డినారమో
ఏజనయిత్రి [illegible] యిమ్ము [illegible] పెంచినారమో
ఆజనయిత్రి [illegible] దాస్యశృంఖలల్
తేజున ద్రుంచ ద్రోసియని దేవెలు భూమికి భారజీవనుల్

పెన్నడిమపల్లి పేరుం
దున్న వదంపతులు వెడలి రుల్లాసముతోన్. 26

బ్రహ్మజోస్యులు శ్రీ భోగరాజు మద్ది
వారు చలపతులుగా గళావారు మఱియు
శీలముగా చంద్రమౌళి గోపాలరెడ్డి
రంగదంపతు లన్నపూర్ణయును జనిరి. 27

సంపదాదులు శ్రీరామశాస్త్రి గాను
బేగు గాలీబు కూర్మయాభిఖ్యమంత్రి
స్త్రీలు పురుషులు నెల్లవర్ణాలవారు
నాగిరి క్రమంబుగా శాంతిసమరమునకు. 28

ఉగ్రతరాగ్నిమండల సముజ్జ్వలదారుణశక్తిఁ బిచ్చి స
త్యాగ్రహమా? యెదుర్చుటమహాయుధమా! యనిలో నహింసవి
రాగ్రణి పల్కులా? యివి మహాత్ముఁడు తా నుపవాసపైత్యరు
గ్వ్యగ్రతఁబల్కె నంచుఁ జోఆఁబోఆరు కొందఱు సంశయాత్ములన్

ఇట్టులే దేశదేశాల నెంతమందో
పలుకుబడి గలయోధులు ప్రాపు గాఁగ
తెల్లవారలగుండె జల్ జల్లు మనఁగ
నడిచె సత్యాగ్రహము గాంధినాయకతను 30

శాంతికవచుండు సత్యప్రశస్తరథుఁడు
అనశననిశాతశరుఁ డహింసాస్త్రవరుఁడు
అసదృశాధ్యాత్మబలుఁడు శాంతాజి వైరు
లదురుకొన గాంధి విహరించె నెదురులేక 31

చెన్నడిమపల్లిపురం
మున్నవదంపతులు వెడలి రుల్లాసముతోన్. 26

బ్రహ్మజోస్యులు శ్రీ భోగరాజు మద్ది
వారు చలపతులుఁ గళావారు మఱియు
శీలముఁ జంద్రమౌళి గోపాలరెడ్డి
రంగదంపతు లన్నపూర్ణయును జనిరి. 27

సంపదాదులు శ్రీరామశాస్త్రి గారు
బేగు గాలీబు కూర్మయాభిఖ్యమంత్రి
స్త్రీలు పురుషు లెల్లవర్ణాలవారు
నాగిరి క్రమంబుగా శాంతిసమరమునకు. 28

ఉగ్రతరాగ్నిమండల సముజ్జ్వలదారుణశక్తిఁ బిచ్చి స
త్యాగ్రహమా? యెదుర్చుటమహాయుధమా! యనిలో అహింసవీ
రాగ్రణి పల్కులా? యివి మహాత్ముఁడు తా నుపవాసపైత్యరు
గ్వ్యగ్రతఁబల్కెనంచుఁజొఱఁబాఱుకొందఱుసంశయాత్మకుల్

ఇట్టులే దేశదేశాల నెంతమందో
పలుకుబడి గలయోధులు ప్రాపు గాఁగ
తెల్లవారలగుండె జల్లు మనఁగ
నడిచె సత్యాగ్రహము గాంధినాయకతను 30

శాంతికవచుండు సత్యప్రశస్త్రరథుఁడు
అనశననిశాతశరుఁ డహింసాస్త్రవరుఁడు
అసదృశాధ్యాత్మబలుఁడు శాంత్యాజి వైరు
లదురుకొన గాంధి విహరించె నెదురులేక 31

శిల్లఁగ గుబ్బటిల్లఁ బర దేశము ఘోషిల సర్వపత్రికల్;
తల్లడమంది యాంగ్లవసుధాపతి దారికి వచ్చె నంతటన్ 35

ఇటు లెన్ని సాక్షి పాపము
మటుమాయము సేయ శక్తి మహిత మొనర్చన్
కటికీయుపాసంబులు సే
యుట చెఱలం బడుట గాంధి కొప్పెం దఱుచై 36

ఖేదోపాయధురీణులై దొరలు తా మీ భూమిఁ బాలించుటన్
ఖేదం బంది మహాత్మ గాంధి ప్రజ కేకీభావముం గూర్చుచున్
మా దేశం బిది మేమె మా చెదములే మా నుంచియుం జెడ్డయున్
వేదోల్లంఘనసి పొచ్చరించె దొరలన్ 'క్విట్ యిండియా' పెట్టుత్తో

ఈయుచ్చాటనమంత్రముఁ
బాయక లక్షలు జపించి భారతజనముల్
ధ్యేయముస్వారాజ్యలక్ష్మి
సాయుజ్యంబునకుఁ దగ్గ ధ్యానము నడపెన్ 38

భరతవర్షం బన్న భారతీయులెల్ల
యేల రావలసె నిద్యోడమఁ బరులు!
వచ్చిరా! అతిథులవలె నుండిపోక మా
తలపైన వారిపెత్తనము లేల?
పెత్తనంబు వహింపఁ జొచ్చె మేఁ మాలో వి
భేదభావంబులఁ బెట్టి నేఁడు!
పెట్టి కయ్యము వెట్టి పెద్దలై తీర్పులు
సేయంగ వచ్చెనే శిక్ష వేయ

కిల్లిగ గుబ్బటిల్లఁ బరదేశము ఘోషిల సర్వస్వతికల్;
తల్లడ మంది యాంగ్లవసుధాపతి దారికి వచ్చె నంతటన్ 35

ఇటు లెన్నిసార్లొ పాపము
మటుమాయము సేయ శక్తి మహిత మొసర్పన్
కటికి యుపాసంబులు సే
యుట చెఱలం బడుట గాంధి కొప్పెం దఱుచై 36

ఖేదోపాయసురీఙులై దొరలు తా మీ భూమిఁ బాలించుటన్
ఖేదం బంది మహాత్మ గాంధి ప్రజ కేకీభావముం గూర్చుచున్
మా దేశం బిది మేమె చూచెదము లే మా మంచియుం జెడ్డయున్
వేదొల్గింపని పొచ్చి రించె దొరలన్ ‘క్విట్ యిండియా’ పెట్టుచో

ఈయుచ్చాటనమంత్రముఁ
బాయక లక్షలు జపించి భారతజనముల్
ధ్యేయముస్వారాజ్యలక్ష్మి
సాయుజ్యంబునకుఁ దగ్గ జ్ఞానము పడసెన్ 38

భరతవర్షం బన్న భారతీయుల యిల్లె
యోల రానలసెనె విద్యోడమఁ బరులు!
వచ్చిరా! అతిథులవలె నుండిపోక మా
తలపైన వారి పెత్తనము లేల?
పెత్తనంబు వహింపఁ జత్తమేకా మాలోవి
భేదభావంబులఁ బెట్టనేల?
పెట్టి కయ్యము పెట్టి పెద్దలై తీర్పులు
సేయంగ వచ్చెనే శిక్ష వేయ

వేలుపులు పూలు చల్లి దీవించినట్లు
లాప్రభాతంబుఁ గలిగె సత్యాగ్రహులకు 42

ప్రజల కంతతకున్ దేశభక్తి ప్రబలె
నాఁడె నానాఁటఁ బరపాలనమున రోఁత
గడుసరులు తెల్లవా రది గాంచి గాంధి
ముఖులతోఁడను సంప్రతింపులకు దిగిరి. 43

అంత లండనుపురినుండి యవతరించెఁ
దఱచి స్వాతంత్ర్య మీ సమాత్యత్రయంబు
తమ్మిమొగ్గకముం బోలుదాని వారు
పన్నిరొకప్రణాళిక మిన్ను మన్ను నరసి 44

పాపపంకంబునందుండి బయలువడెనొ?
చల్లనిప్రదేశమునుండి సంభవిలెనొ?
తాల్చెనో! సిరి కిందులో తమ్మివిరుల
ఇదిప్రణాళికయా? యేదొ యెత్తు గాక 45

ఇది నిస్సారం బంత
ర్భేదకర మూలం బపాయబీభత్సము సా
మ్రాదనాశకంబు పగకుం
గుదు రగు నని బయలుదేఱె గుసగుస లపుడే 46

ఇం దన్నదమ్ములుగ మను
హిందువులకు ముస్లిములకు నెద భేదిలఁగన్
హిందూస్థాన్, పాకిస్థాన్
సందర్భము మునల మట్లు సమకూర్పఁబడెన్. 47

వేలుపులు పూలు చల్లి దీవించినట్లు
లాప్రభాతంబుఁ గలతె సత్యాగ్రహులకు 42

ప్రజల కంతతకున్ దేశభక్తి ప్రబలె
నాఁడె నానాఁటఁ బరపాలనమున రోఁత
గడుసరులు తెల్లవా రది గాంచి గాంధి
ముఖులతోడను సంప్రతింపులకు దిగిరి. 43

అంత లండనుపురినుండి యవతరించెఁ
దఱచి స్వాతంత్ర్య మీ సమాత్యత్రయంబు
తమ్మిమొగ్గరముం బోలు దాని వారు
పన్నిరొకప్రణాళిక మిన్ను మన్ను నరసి 44

పాపపంకంబునందుండి బయలువడెనో?
చల్లనిప్రదేశముననుండి సంభవిలెనో?
తాల్చెనో? సిరి కిందులౌ తమ్మివిరుల
ఇదిప్రణాళికయా? యేదో యెత్తు గాక 45

ఇది నిస్సారం బంత
ర్భిదకన్ మూలం బపాయబీభత్సము సౌ
హృదనాశకంబు పగకుం
గుదు రగు నని బయలుదేఱె గుసగుస లపుడే 46

ఇం దన్నదమ్ములుగ మను
హిందువులకు ముస్లిములకు నెడ భేదిలఁగన్
హిందూస్థాన్, పాకిస్థాన్
సందర్భము ముసల మట్లు సమకూర్పఁబడెన్. 47

ఈప్రొద్దుటికి నక్కరు నెప్పుడిప్పుడె
దేశమందుఁ బ్రశాంతికిఁ దెరువు గలదు
లేనిచో రక్తపాతంబుఁ గ్రొత్తహింస
తప్ప దందు రధిపులు తలఁచి రపుడు. 48

భారతీయులకు మాన్యులు పంచిపెట్టు
వార లింగ్లాండునకుఁ బెల్లవార లంట
ఇట్టిది యుద్యోగోక్తి నెదఁ దలంపఁ -
జేయు నని కొంద రెగతాళిఁ జేసి రపుడు. 49

బంగారం బగు భారతంబును ద్విధాభాగించుటల్ దారుణో
త్సంగోపద్రవకారణంబు లని యెంతో నొక్కి వాక్రుచ్చినన్
వాంగ్రుల్ వినక లీగు దానికె కడున్ బోరాడ గాంధీజి తా
నంగీకారముఁ జూపె లీగునెడ సౌహార్దంబె పాటించుచున్.

ఇంటిపోరింటఁ బెరుగుచు మేలు రచ్చ
యందుఁ బరు లేది గోరిన నాతఁ డొసఁగె
హాలహాలమును మ్రింగిన హరుఁడు గాంధి
అన్యు లెవ్వారు సైఁతు రయ్యాగడముల ? 51

ఒకటి రెండయ్యె నీప్రొద్దుటిక కతాన
అను విచారము గలదు మహాత్మునకును
నేల నొకవ్రేల, రెండింట నింగిఁ జూపి
చెప్పకయె చెప్పు దీనిఁ దచ్చిత్రపటము. 52

ఆసచివత్రయి పదకం
జే సమయమునందు జైటి కేతెంచెనొ ని

ప్యాసము లపహరణంబులు
మోసము హింసలును మూలమూలల రేఁగెన్. 53

బుద్ధులను మార్చి తనదివ్యబోధ గాంధి
అల్లరులఁ జాలవఱ కడ్డె యణఁచె నంత
భారతశ్రీవినూత్నావతార వేళ
వచ్చె నాగస్టుపదియేను లచ్చికరుణ 54

అది కలిశాలివాహన శకాబ్దముల్ ద్రిహిణర్తువస్విలా
స్పద మగుసర్వజిత్తు తొలిశ్రావణమం దసితత్రయోదశిన్
త్రిదశులయొజ్జపూఁట నడురేయిముహూర్తము చెప్పఁజెప్ప కే
మొదటఁదమిస్రమున్ బిదపమోదముగూరుచుపండువెన్నెలన్

ఎల్లర్ శిల్పకళావిశేషముల హాయిన్ వేయినేత్రాల న
త్యుల్లాసంబునఁ జూడ నాఁటినిశ విద్యుద్దీపదివ్యప్రభా
వల్లుల్ పట్టపగల్ పొనర్పనెదుటన్ వైకుంఠముంజూపుచున్
ఢిల్లీ, వాసకసజ్జికంబలెనె దృష్టించున్ ఘటీయంత్రమున్.

టంగుటంగని యపుడు గంటలు పదింటి
మీఁద నొకరెండు చెవిఁ బడ మిన్ను మన్ను
మారుమ్రోగింపఁగా మంగళారవములు
విచ్చుకత్తులపహారాలు వెల్లివిరియ 57

కుతుకముతోమహోత్సవముకోసముగూర్చినసిందుఁగొల్వులో
అతులులు దేశముఖ్యు లగునార్యుల సన్నిధి జార్జిభూపతి
ప్రతినిధి మౌంటుబాటెను స్వరాజ్యము జవ్హారులాలుచేతి క
ర్పిత మొనరించుదృశ్యము చరిత్రని వేద్యముహృద్యమెంతయున్

ఈ [illegible]శాలిక [illegible] నెన్న డెప్పుడే
దేశమందుఁ [illegible]శాంతికిఁ దెరువు గలదు
తేనెచో [illegible]ప్రపాతంబుఁ గాంచి హింస
తప్పు [illegible]లు తెలంది రపుడు. 48

భా[illegible]యులు [illegible] పంచిపెట్టి
వార [illegible] వెళ్ళువార లంట
ఇప్పుడది [illegible]కోర్కె నెదఁ దలంపఁ
జేయునని కొంద [illegible] జేసి రపుడు. 49

బంగారంబగు భారతంబును ద్విధాభాగించుటల్ దారుణో
[illegible]కారణంబు లని యెంతో నొక్కి వాక్రుచ్చినన్
పాంగుగా [illegible] దానికే కడున్ బోరాడ గాంధీజి తా
నంగీకారముఁ జూపె [illegible] సౌహార్దంబె పాటించుచున్.

ఇంటిపో రింటఁ [illegible] మేల రచ్చ
యంచుఁ బరు లేది గోరిన నాతఁ డొసఁగె
హాలహాలమును మ్రింగిన హరుఁడు గాంధి
అన్యు లెవ్వరు సైఁతు రయ్యాగడముల ? 51

ఒకటి రెండయ్యె నీప్రశాళిక కతాన
అను విచారము గలదు మహాత్మునకును
నేల నొకవ్రేల, రెండింట నింగిఁ జూపి
చెప్పకయె చెప్పె దీనిఁ దచ్చిత్రపటము. 52

ఆసచివత్రయి పదకం
జే సమయమునందు బైటికేతెంచెనో ని

ష్కాసము లపహరణంబులు
మోసము హింసలును మూలమూలల రేఁగెన్. 53

బుద్ధులను మార్చి తనదివ్యబోధ గాంధి
అల్లరులఁ జాలవఱకడ్డె యణఁచె నంత
భారతశ్రీవిమాత్నావతార వేళ
వచ్చె నాగస్టుపదియేను లచ్చికరుణ 54

అది కలిశాలివాహన శకాబ్దముల్ దుర్మిణర్తువస్విలా
స్పద మగుసర్వజిత్తు తొలి శ్రావణమం దసితత్రయోదశిన్
త్రిదశులమెచ్చఁబ్రాఁట నడు రేయిముహూర్తము చెప్పఁజెప్ప కే
మొదటఁ దమిస్రమున్ బిదప మోదముగూరుచుపండు వెన్నెలన్

ఎల్లర్ శిల్పకళావిశేషముల హాయిన్ వేయినేత్రాల న
త్యుల్లాసంబునఁ జూడ నాఁటినిశ విద్యుద్దీపదివ్యప్రభా
వల్లుల్ పట్టపగల్ పొనర్ప నెదుటన్ వైకుంఠముంజూపుచున్
ఢిల్లీ, వాసకసజ్జికంబలెనె దృష్టించున్ ఘటీయంత్రమున్.

టంగుటంగని యపుడు గంటలు పదింటి
మీఁద నొకరెండు చెవిఁ బడ మిన్ను మన్ను
మారుమ్రోగింపఁగా మంగళారవములు
విచ్చుకత్తులపహారాలు వెల్లివిరియ 57

కుతుకముతో మహోత్సవముకోసముగూర్చిననిండుఁగొల్వులో
అతులులు దేశముఖ్యులగునార్యుల సన్నిధి జార్జిభూపతి
ప్రతినిధి మౌంటుబాటెను స్వరాజ్యము జవ్హరులాలుచేతి క
ర్పిత మొనరించుదృశ్యము చరిత్రని వేద్యముహృద్యమెంతయున్

తనరన్ జవహరులాల్ ధీ
ఖని భారతసచివమౌళి కడు నమ్రుండై 62

అల్లమహాత్ముఁ దలంచుచు
ముల్లోకము లొక్కచోట మూఁగినసభలో
ఢిల్లీరాణికి నతు లిడి
యెల్లరు వినుచుండఁ బలికె నివ్విధి భక్తిన్. 63

త్యాగ మొనర్చి సర్వమును దల్లి! నినుంగన మోము వాఁచి ధీ
సాగరు లైననాయకులు సాగిలి కోర్కి ఫలింపకే మహా
భాగుల మమ్మ! నిన్నుఁ గనుభాగ్యముమాకులభించె నేఁటికిన్
స్వాగత మమ్మ! నీకు గుణశాలిని! భారతభాగ్యదేవతా!

జయజయ! భారతమాతా!
జయజయ! స్వాతంత్ర్యనవ్యశక్తిసమేతా!
జయజయ! స్వారాజ్యలక్ష్మి!
జయజయ! చక్రత్రివర్ణ చారుపతాకా! 65

అని స్వరాజ్యమహాలక్ష్మి కభ్యుదయము
గాఁగ స్వాగత మిచ్చి ప్రశంస సలిపి
అట్టిసంతోష వేళ మహాత్ముఁ డచట
లేమ చిత్తంబుఁ గలఁచ నీలీలఁ బలికె. 66

ఒకఁడుం బదుగురు నూర్గురు
నొకవేవురు లక్షమందియుం గోటియు నై
సకల జనానీకంబై
యకళంకుఁడు గాంధి భారతాంబన్ గొలిచెన్. 67

తనరన్ జవహరులాల్ ధీ
ఖని భారతసచివమౌళి కడు నమ్రుండై 62

అల్లమహాత్ముఁ దలంచుచు
ముల్లోకము లొక్కచోట మూఁగినసభలో
ఢిల్లీరాణికి నతు లిడి
యెల్లరు వినుచుండఁ బలికె నివ్విధి భక్తిన్. 63

త్యాగ మొనర్చి సర్వమును దల్లి! నినుంగన మోమువాఁచి ధీ
సాగరులైననాయకులు సాగిలి కోర్కి ఫలింపకే మహా
భాగుల మమ్మ! నిన్నుఁ గనుభాగ్యముమాకులభించె నేఁటికిన్
స్వాగత మమ్మ! నీకు గుణశాలిని! భారతభాగ్య దేవతా !

జయజయ ! భారతమాతా !
జయజయ ! స్వాతంత్ర్యనవ్యశక్తిసమేతా !
జయజయ ! స్వరాజ్యలక్ష్మీ !
జయజయ ! చక్రత్రివర్ణ చారుపతాకా ! 65

అని స్వరాజ్యమహాలక్ష్మి కభ్యుదయము
గాఁగ స్వాగత మిచ్చి ప్రశంస సలిపి
అట్టిసంతోష వేళ మహాత్ముఁ డచట
లేమ చిత్తంబుఁ గలఁచ నీలీలఁ బలికె. 66

ఒకఁడుం బదుగురు నూర్గురు
నొకవేవురు లక్షమందియుం గోటియునై
సకల జనానీకంబై
యకళంకుఁడు గాంధి భారతాంబన్ గొలిచెన్. 67

రామరాజ్యంబు నల్పి యీరాజ్య మెల్లఁ
గాచుతన్ రాముఁ డందఱఁ గరుణతోడ. 73

అనుడు మహాత్మునకున్ జై
యనువారు స్వతంత్రభారతావనికిన్ జై
యనువారు హస్తినకు జై
యనువారై వేడ్క బసల కరిగిరి జనముల్. 74

ఎల్లచోటుల నాగస్టు పదేను మాతృ
దేవి స్వాతంత్ర్యదేవిఁ బ్రార్థించి భక్తి
రక్తులం బూజసల్పు స్వరాజ్యలక్ష్మి
కనులముం దెల్లవారికిఁ గానిపించె. 75

నాఁడు క్షీరాంబునిధిమథనంబు సలుప
లక్ష్మి యవతారకోలాహలంబు జరిగె
నిస్సహాయాబ్ధి మథియింప నేఁడు రాజ్య
లక్ష్మి యవతారకోలాహలంబు మీఱె. 76

జెండా లేనినగళ్ళు తోరణశుభ శ్రీ లేనివాకిళ్ళు బల్
తిండుల్ లేనికబోదిమంట్లు చలిపందిల్ లేని ముంగిళ్ళు మా
ర్తాండస్పర్థితటిత్ప్రదీపరుచిపూరాల్ లేనిమేలిండ్లు పూ
దండల్ లేనిమహాత్ముగుళ్ళు సికతా తైలంబు లాప్రొద్దునన్.

ఊరూరఁ దిరునాళ్ళయుత్సవంబులలోఁ ద
లంబ్రాలనాఁటి కోలాహలంబు
ఇంటింటఁ గడు పెండ్లియింటిలో వలెఁ బిండి
వంటతోఁ గుత్తుకబంటి విందు

రామరాజ్యంబు సల్పి యీరాజ్య మెల్లఁ
గాచుతన్ రాముఁ డందఱఁ గరుణతోడ. 73

అనుఁడు మహాత్మునకున్ జై
యనువారు స్వతంత్రభారతావనికిన్ జై
యనువారు హస్తినకు జై
యనువారై వేడ్క బసల కరిగిరి జనముల్. 74

ఎల్లచోటుల నాగస్టు పదేను మాతృ
దేవి స్వాతంత్ర్యదేవిఁ బ్రార్థించి భక్తి
రక్తులం బూజసల్ప స్వరాజ్యలక్ష్మి
కనులముం దెల్లవారికిఁ గానిపించె. 75

నాఁడు క్షీరాంబునిధిమథనంబు సలుప
లక్ష్మి యవతారకోలాహలంబు జరిగె
నిస్సహాయాబ్ధి మథియింప నేఁడు రాజ్య
లక్ష్మి యవతారకోలాహలంబు మీఱె. 76

జెండా లేనినగళ్ళు తోరణశుభశ్రీ లేనివాకిళ్ళు బల్
తిండుల్ లేనికబోదికుంట్లు చలిపందిల్ లేని ముంగిళ్ళు మా
ర్తాండస్పర్థితటిత్ప్రదీపరుచిపూరాల్ లేనిమేలిండ్లు ప్రా
దండల్ లేనిమహాత్ముగుళ్ళు సికతాశైలంబులాహా ధ్రువన్.

ఊరూరఁ దిరునాళ్ళయుత్సవంబులలోఁ ద
లంబ్రాలనాఁటి కోలాహలంబు
ఇంటింటఁ గడు పెండ్లియింటిలో వలెఁ బిండి
వంటలతోఁ గుత్తుకబంటి విందు

లలితగతిఁ జేయఁ బడె రాజ్యలక్ష్మిపూజ
విస్తరము గాక యది కొంత విన్నవింతు. 82

క్షితిని శోధించి యుండియూచిత్రపటము
వ్రాసి నవధాన్యముల నారుఁ బోసి భరత
మాతృపట ముంచి స్వాతంత్ర్య కేతు వలర
రాజ్యలక్ష్మి నటుల సుస్థిరం బొనర్చి. 83

నూతనకళాభివృద్ధికి
నూతనకులపతి స్వదేశినూతనపటుఁడై
నూతనసుమములఁ బూన్చవి
నూతనకల్పమునఁ గొలిచె నూతనలక్ష్మిన్. 84

భాసిల భక్తిభావములు భారతమాతృపవిత్రనామ వి
న్యాసముతోఁ బ్రసూనముల నాత్మకరంబులఁ గొంచునందువ
న్యాసకు లంబ కర్చన పొనర్చుట కన్నులపండు వయ్యె న
భ్యాసముఁ జూపుచుండిరో! కళాధ్రుల కన్నలు గోచరించుచున్

జలజాలయకున్ రంభా
ఫలములతో నారికేళఫలనై వేద్యం
బు లొసఁగి కర్పూరముతోఁ
బొలుపుగ నారతియు మంత్రపుష్ప మగుపయిన్. 86

గుఱుతుగ స్వతంత్రతకుఁ గుడి
కరమున భారతపతాక గలపటములు చె
చ్చెరఁ దాల్చి మధురమధుర
స్వరు లెల్లరుఁ బాడి రిట్లు జయగీతములన్. 87

లలితగతిఁ జేయఁ బడె రాజ్యలక్ష్మిపూజ
విస్తరము గాక యది కొంత విన్నవింతు. 82

క్షితిని శోధించి యుండియూచిత్రపటము
వ్రాసి నవధాన్యముల నారుఁ బోసి భరత
మాతృపట ముంచి స్వాతంత్ర్యకేతు వలర
రాజ్యలక్ష్మి నటఁ సుస్థిరం బొనర్చి. 83

నూతనకళాభివృద్ధికి
నూతనకులపతి స్వదేశినూతనపటుఁడై
నూతనసుమములఁ బూన్చవి
నూతనకల్పమునఁ గొలిచె నూతనలక్ష్మిన్. 84

భాసిల భక్తిభావములు భారతమాతృపవిత్రనామ వి
న్యాసముతోఁ బ్రసూనముల నాత్మకరంబులఁ గొంచునందువ
న్యాసకు లంబ కర్చన పొనర్చుట కన్నులపండు వయ్యె న
భ్యాసముఁ జూపుచుండిరో! కళాధ్రుల కన్నులు గోచరించుచున్

జలజాలయకున్ రంభా
ఫలములతో నారికేళఫలనై వేద్యం
బు లొసఁగి కర్పూరముతోఁ
బొలుపుగ నారతియు మంత్రపుష్ప మగుపయిన్. 86

గుఱుతుగ స్వతంత్రతకుఁ గుడి
కరమున భారతపతాక గలపటములు చే
చ్చెరఁ దాల్చి మధురమధుర
స్వరు లెల్లరుఁ బాడి రిట్లు జయగీతములన్. 87

న సత్యాగ్రహాద స్త్యుపాయేషు రాజా
నచాస్త్రం హ్యహింసాసమానం ప్రధానమ్
మహర్షి ర్మహాత్మా ఽనయో ర్దివ్యశక్త్యోః
ప్రయోక్తుః ఫలం దాస్యముక్తిః స్వరాజ్యమ్ 93

వయం మోచితా దాస్యరూపాత్ పిశాచాత్
జయం మాతృదేవీదయాం చార్జయిత్వా
నయామోఽథ కాలం ప్రియాన్ సందిశంతో
దయాసత్యశౌచాభయాదీన్ ప్రశాంత్యా 94

భవేత్ సంగతా మంగలై ర్మాతృభూమిః
భవే చ్ఛ్యామలా సస్యరాశ్యా సమంతాత్
భవే ద్వాగ్విహారోఽ న్వహం వర్ధమానో
భవేయుః సమస్తా జనాః పూర్ణకామాః 95

ఇయం పాఠశాలా కళాభిర్విశాలా
సదా శారదాయా భవేన్నాట్యశాలా
శుభం పాలకేభ్యః శుభం బాలకేభ్యః
శుభం బోధకేభ్యః శుభం ధార్మికేభ్యః 96

మఱునాఁ డూరేగింపులు
భరతాంబాపూజనములు భారతవీరా
దరగాథలు జరుపుటకున్
సరిగా నిర్వదియునాల్గుఁ జాలవు గంటల్. 97

న సత్యాగ్రహా ద స్త్యుపాయేషు రాజా
నచాస్త్రం హ్యహింసాసమానం ప్రధానమ్
మహర్షి ర్మహాత్మా ఽనయో ర్దివ్యశక్త్యోః
ప్రయోక్తుః ఫలం దాస్యముక్తిః స్వరాజ్యమ్ 93

వయం మోచితా దాస్యరూపాత్ పిశాచాత్
జయం మాతృదేవీదయాం చార్జయిత్వా
నయామోఽథ కాలం ప్రియాన్ సందిశంతో
దయాసత్యశౌచాభయాదీన్ ప్రశాంత్యా 94

భవేత్ సంగతా మంగళై ర్మాతృభూమిః
భవే చ్ఛ్యామలా సస్యరాశ్యా సమంతాత్
భవే ద్వాగ్విహారోఽన్వహం వర్ధమానో
భవేయుః సమస్తా జనాః పూర్ణకామాః 95

ఇయం పాఠశాలా కళాభిర్విశాలా
సదా శారదాయా భవేన్నాట్యశాలా
శుభం పాలకేభ్యః శుభం బాలకేభ్యః
శుభం బోధకేభ్యః శుభం ధార్మికేభ్యః 96

మఱునాఁ డూరేగింపులు
భరతాంబాపూజనములు భారతవీరా
దరగాథలు జరుపుటకున్
సరిగా నిర్వదియునాల్గుఁ జాలవు గంటల్. 97

గద్యము

ఇది శ్రీకాశ్యపగోత్ర జగన్నాథాచార్య పుత్ర శ్రీరామకల్యా
ణాంధ్రకాదంబరీ కావ్యాలోకాది బహుగ్రంథ రచనా
ధౌరేయ పూర్ణప్రజ్ఞ నామధేయ ప్రణీతంబగు
ఆత్మసమర్పణంబునఁ ద్వితీయ బిందువు

శ్రీ

గద్యము

ఇది శ్రీకాశ్యపగోత్ర జగన్నాథాచార్య పుత్ర శ్రీరామకల్యా
ణాంధ్రకాదంబరీ కావ్యాలోకాది బహుగ్రంథ రచనా
ధౌరేయ పూర్ణప్రజ్ఞ నామధేయ ప్రణీతంబగు
ఆత్మసమర్పణంబునఁ ద్వితీయ బిందువు

శ్రీ

భారతజనావనము ప్రజా
పరిషత్తే నెఱప గాంధిపైఁబడుతత్త
ద్భారములఁ దీర్చుచు శిరసు
నసుఁ గొల్చుచు ఢిల్లి కారనంబున నుండెన్ 4

భూవిభాగోత్థితాగ్ని విస్ఫురితకీల
చల్లఁబడియు మహాత్మప్రశాంతబోధ
వారి మతకలహంబుల పేర సారె
సారెను మహాత్మ్మమనసు వేసారఁ జేసె 5

ఒక్కమారె దానికై తుద కుపవసింప
వణఁకి భారత మెల్లఁ దద్వాంఛ లేమఁ
దీర్చె మాన్పించె.హింసావిధేయుల కది
గిట్ట దాగాంధిపైఁ గన్ను గుట్టె దాన 6

రాముండున్ దలఁపోసె. జ్ఞానియగుటన్ రాఁజెల్లు మోక్షానకీ
ధీమంతుండు స్వరాజ్యపుంబ్రతినయున్ దీర్చెం గృతార్థుండిటన్
క్షేమం బీతనికిన్ ఘటించుఁ బ్రజలన్ సేవింప జీవింపనే
కామం బున్నది కాని కష్టములడాకల్ సైచు నెన్నాళ్ళికన్.

ఈతఁడు జితేంద్రియుం డయ్యు భూతకరుణ
భారతీయులదాస్యంబుఁ బాఱఁదోల
నను స్వరాజ్యేందిరగనె ధ్యానం బొనర్చి
సిద్ధుఁ డాయెను మోక్ష మిచ్చెదనుగాక. 8

అని తలఁచి రాముఁ డాతని
మనసున్ మాఱుప నదేమొ! మనగాంధికి జే

భరతజనావనము పరిజా
పరిషత్తే నెఱప గాంధి పైఁబడు తత్త
ద్వారములఁ దీర్చుచు శిరసు
వసుఁ గొల్చుచు ఢిల్లి కారనంబున నుండెఁ 4

భూవిభాగోత్థితాగ్ని విస్ఫురితకీల
చల్లఁబడియు మహాత్మపరిశాంతబోధ
వారి మతకలహంబుల పేర సారె
సారెకు మహాత్ముమనసు వేసారఁ జేసె 5

ఒక్కమారు దానికై తుద నుపవసింప
వణఁకి భారత మెల్లఁ దదాకాంక్ష లేమఁ
దీర్చ మాన్పించె. హింసావిధేయుల కది
గిట్టదా గాంధిపైఁ గన్ను గుట్టి దాన 6

రాముండున్ దలపోసె. జ్ఞాని యగుటన్ రాఁజెల్లు మోక్షానికిన్
ధీమంతుండు స్వరాజ్యపుంబ్రతినయున్ దీర్చెంగృతార్థుండిటన్
క్షేమం బీతనికిన్ ఘటించుఁ బ్రజలన్ సేవింప జీవింపనే
కామం బున్నది కాని కష్టములడాకల్ సైచు నెన్నాళ్ళకన్.

ఈతఁడు జితేంద్రియుం డయ్యు భూతకరుణ
భారతీయులదాస్యంబుఁ బాఱఁదోల
నను స్వరాజ్యేందిరగనె ధ్యానం బొనర్చి
సిద్ధుఁ డాయెను మోక్ష మిచ్చెదనుగాక. 8

అని తలఁచి రాముఁ డాతని
మనసున్ మాఱుప నదేమొ! మనగాంధికి జే

పిలచితిని మిత్తిఁ బలుసార్లు పలుక దాయె
చావుకై వంకను సహింపనైన కొంత
మిగిలె నీదయయున్నచో దిగులు లేదు
రామ! యనుకొంచు మదిగాంధి భూమి కొరగె. 15

ఇది యే మిది యే మనుచున్
బడబడి ఘాతుకపుతుపాకి బారులవలనన్
పడయుండు గాంధి హత్యకుఁ
గుదురై నాఁ డనుచుఁ దెలిసికొని తెల్లజనుల్ 16

రామనిర్యాణ మప్పు డేరహిఁ జెలంగె
గాంధినిర్యాణ మప్పు డక్కరణి జరిగె
వదలె ననుఁ బుణ్యతేముఁ డని వసుధ యేడ్చెఁ
గుతుకపడె జ్ఞానిరాక వైకుంఠపురము. 17

ధైర్యహేమాద్రి నవభారతపరిధాని
అమరసదృశునకా ఘోరహత్య! అందుఁ
బెగ్గడగ నుండఁగా నేను, సిగ్గుసిగ్గ
టంచు వలవల యేడ్చి యేడ్పించె జనము 18

బంటు దళవాయి ప్రెగ్గడ ప్రభువు చక్రి
వర్తి దేవుండు భారతావనికిఁ బోయె
త్యాగి నిష్కామ యోగి యథార్థవాది
శాంతిదూత ప్రపంచాన కంతరించె. 19

అనుచున్ బిర్లాభవనం
బున వెడలు విషాదశబ్దములు నిమిషములో

పిలచితిని మిత్తిఁ బలుసార్లు పలుక దాయె
చావుకై పంక్తను సహింపసేన కొంత
మిగిలె నీడదయున్నచో దిగులు లేదు
రామ! యనుకొంచు మదిగాంధి భూమి కొరగె. 15

ఇది యే మిది యే మనుచున్
బడబడి ఘాతుకతుపాకి బారులవలనన్
పదయుండు గాంధి హత్యకుఁ
గుదురైనాఁ డనుచుఁ దెలిసికొని తెల్లజనుల్ 16

రామనిర్వాణ మప్పు డేరహిఁ జెలంగె
గాంధినిర్వాణ మప్పు డక్కరణి జరిగె
వదలె నసుఁ బుణ్యాత్ముఁ డని వసుధ యేడ్వఁ
గుతుకపడె జ్ఞానిరాక వైకుంఠపురము. 17

ధైర్యహేమాద్రి నవభారతప్రధాని
అమరసదృశునకా ఘోరహత్య! అందుఁ
బెగ్గడగ నుండఁగా నేను, సిగ్గుసిగ్గ
టంచు వలవలయేడ్చి యేడ్పించె జనము 18

బంటు దళవాయి ప్రెగ్గడ ప్రభువు చక్రి
వర్తి దేవుండు భారతావనికిఁ బోయె
త్యాగి నిష్కామయోగి యథార్థవాది
శాంతిదూత ప్రపంచాన కంతరించె. 19

అనుచున్ బిర్లాభవనం
బున వెడలు విషాదశబ్దములు నిమిషములో

శాంతుని శాంతిమాత యని సర్వజనంబుల మెప్పు గన్నధీ
మంతుని జక్రవర్తికరమానితు నార్య నహింసనైకని
ష్ఠాంతుని దాంతునిన్ భరతదాస్యహరున్ బరిమార్చె తక్కటా!
ఇంతటి ఘాతుకత్యమున కెట్లొడిగట్టితి వోయి సోదరా! 24

హాయనిరక్తపిపాస నల్లాడు హిం
సాపిశాచమునకా స్వాగతంబు
భారతదేశ సౌభాగ్యవిధాతయా
వీరహారమునకా? వీడుకోలు
అంతర్విభేదతంత్రాన్నిసత్యభావివ
పిష్టదాస్యమునకా వేడికోలు
ఘోరహత్యాకాండకున్ గుఱియైన భద్ర
తాసమిన్నిక్షిప్తికా? సమీక్ష
అయ్యయో! తొలిపూజ నీ కబ్బెనా?
శాంతిరాజ్యమ్ము నెలకొల్ప సంబరపడు
నాయకున్ రూపుమాపి వినాయకుండ!
భారతశ్రీకి విఘ్న మేర్పఱచినావు. 25

ఎవఁ డనుకొంటివోయి పొలియించితి వీవు మహాత్మునక్కటా!
భువనమునన్ గిరీటమును బూనిన భారతచక్రవర్తి కీ
యవనతి సేఁత భారతమహాప్రజకే యవమానమం చెఱుం
గవా? కలకాల మీయఘము కాల్చుఁ గదా! పుటపాక వేదనన్
భగవత్ప్రార్థన సల్పి యెల్లరకు సద్భక్తిన్ బ్రబోధించుగాం
ధి గురున్ గాల్చుఁగఁ జేతు లెట్లులవడెన్ దేశాలు దేశాలె వే

శాంతుని శాంతిమాత యని సర్వజనంబులు మెచ్చ గన్నకీ
ర్తిమంతుని జక్రవర్తికరమాసితు నార్య్య నహింసనైకసి
ద్ధాంతుని దాంతునిన్ భరతదాస్యహరున్ బరిమార్చి తక్కటా!
ఇంతటి ఘాతుకత్యమున కెట్లొడిగట్టితి వోయి సోదరా! 24

హాయనిరక్తపిపాస నట్లాడు హీం
సాపిశాచమున కా స్వాగతంబు
భారత దేశ సౌభాగ్యవిధాత యూ
పిరిహారమున కా? వీడుకోలు
అంతర్విభేదతంత్రాభిసత్యభావిపా
పిష్టదాస్యమున కా వేడికోలు
ఘోరహత్యాకాండకున్ గుణియై భద్ర
తాసమిన్నిక్తి కా? సమీక్ష
అయ్యయో! తొలిపూజ నీ కబ్బెనా?
శాంతిరాజ్యమ్ము నెలకొల్ప సంబరపడు
నాయకున్ రూపుమాపి వినాయకుండ!
భారతకీర్తికి విఘ్న మెన్నుడివినావు. 25

ఎనం ఘనుకొంటివోయి పాలయుంచితి విట్లు మహాత్ముక్కటా!
భువనమునన్ గిరీటమును బూనని భారతచక్రవర్తి
యనగుతి నేత భారతమహాప్రజకే యనమాన మం చెఱుం
గవా? కలకాల మీయఘముకొల్పుం గదా! పుటపాకవేసనన్
భారతవ్రత్యాధ్వన నల్లి యొల్లరకు సద్భక్తిన్ బ్రబోధించుగాం
ధి గురున్ గాల్చుంగం జేతులెట్లువడెన్ దేశాలు దేశాలవే

పడిపోయెఁ గద కటా! కుడిచేయి భారత
ప్రముఖుఁడౌ మా నెహ్రూపండితునకు
జారిపోయెను గదా భారతాంబాకంఠ
నవరత్నమాలలో నాయకమణి
అస్తమించెను గదా యుగముకో జగము దుః
ఖాంధకారము లోకబాంధవుండు
నిర్గమించెను గదా నిష్కామయోగి మ
హాత్ముఁడు దేశభక్తాగ్రసఖుఁడు
తరలెను గదా యహింసావతారమూర్తి
అకట! పరలోకమునకు నీయవనినుండి
లేదు లే దింకె మనగాంధి లీన మాయె
మదులు మార్పంగ నెల్లర హృదయమందు. 31

హింస భయంపడెన్ దను నహింసకుఁ డంచు జ త్రివి
భ్రంశితఁ జెంది రక్షకుఁ డుపాకిగ మారి యకార్యమున్ మహా
వంశ! క్షమింపు మంచు నభివందనముం బొనరించి పాపి ని
స్త్రింశముఁబోలె శ్రీహరి నుతింపఁగ వచ్చుమహాత్మువక్షమున్

ఘాతుకుల నేనిఁ గరుణతోఁ గాంచుగాంధి
క్రూరనళికాస్త్రనిర్గతగుళిక నపుడు
రామ! జయ రామ! రఘురామ! రామ! యనుచు
రామమూర్తిగ నే యంతరమునఁ దాల్చె 33

కాలుచుం దాను చందనకాష్ఠములన
గుండెలో దాగినతుపాకిగుండుఁ గా

పడిపోయెఁ గద కటా! కుడిచేయి భారత
ప్రముఖుండౌ మా నెహ్రూపండితునకు
జారిపోయెను గదా భారతాంబాకంఠ
నవరత్నమాలలో నాయకమణి
అస్తమించెను గదా యుగములో జగము దుః
ఖాంధకారము లోకబాంధవుండు
నిర్గమించెను గదా నిష్కామయోగి మ
హాత్ముఁడు దేశభక్తాగ్రసరుఁడు

తరలెనుగదా యహింసావతారమూర్తి
అకట! పరలోకమునకు నీయవనినుండి
లేదు లే దిందె మనగాంధి లేని మాయె
మదులు మార్పంగ నెల్లర హృదయమందు. 31

హింస భయంపడెన్ దను సహింపఁ డహింసకుఁ డంచు జిత్రవి
భ్రంశితఁ జెంది రక్షకుఁ డుపాకిగ మారి యకార్యమున్ మహా
వంశ! క్షమింపు మంచు నభివందనముం బొనరించి మారె ని
స్త్రింశముఁబోలె శ్రీహరి నుతింపఁగ వచ్చుమహాత్మువక్షమున్

ఘాతుకులనేనిఁ గరుణతోఁ గాంచుగాంధి
క్రూరనళికాస్త్రనిర్గతగుళిక నపుడు
రామ! జయరామ! రఘురామ! రామ! యనుచు
రామమూర్తిగనే యంతరమునఁ దాల్చె 33

కాలుచుం దాను చందనకాష్ఠములను
గుండెలో దాగినతుపాకిగుండుఁ గా

దేశమునకు స్వరాజ్య మే తెంచినప్పు
డెంతయానంద మందె మాయంతరంబు
అంతకుఁ బదింతలుగ నిపు డార్తిఁ జెందె
నీవులేనిస్వరాజ్యంబు నిష్ఫలంబు 40

నీవే స్వరాజ్య మవు మఱి
నీవే స్వాతంత్ర్యమవు మనీషివరేణ్యా !
నీవే భరతావనికిన్
జీవంబ వచేతనం బిసీ జగ మింకన్ 41

మాకున్ మేలొనఁగూర్చినాఁడవు మహాత్మా! బుద్ధరూపంబునన్
సాకల్యంబుగజన్మమందుఁబశుహింసన్మాన్పి,మార్క్సేల్ నమో
వాకంబుల్ వెగటంచులేనియెడమాపాల్ పుచ్చుకొండంచుమీ
కై కో లందినమేఁక లీచనవు పోఁగా నెంత వాపోవునో ! 42

ఓకరుణాస్వరూప భవదుగ్రవ్రతిన్ విని శిష్యులున్ సుధీ
లోకము గూడు పెద్దసభలోనికి మాదుకళాలయంబునం
దేకడనుండి వచ్చెనొకొ యెవ్వరుఁ దోలినఁ బోదు నెవ్వగన్
మేఁక యొకండు త్వత్పుట సమీపమునందు నె ప్రాకులాడుచున్

ఎవరిని వెతపెట్టదు నీ
నపవిరహం బెదియు లేనినాహృదయంబున్
జవజవఁ జేసె నహింసా
పవనార్పితపుణ్యపూతచారుశరీరా ! 44

గౌరవం బది నీయందుఁ గలదు కాని
నేను నీయుద్యమంబులో లేను దొల్లి

దేశమునకు స్వారాజ్య మే తెంచినప్పు
డెంతయానంద మందె మాయంతరంబు
అంతకుఁ బదింతలుగ నిపు డార్తిఁ జెందె
నీవులేనిస్వారాజ్యంబు నిష్ఫలంబు 40

నీవే స్వారాజ్య మవు మఱి
నీవే స్వాతంత్ర్యమవు మనీషివరేణ్యా !
నీవే భరతావనికిన్
జీవంబ వచేతనం బిసీ జగ మింకన్ 41

మాకున్ మేలొనఁగూర్చినాఁడవు మహాత్మా! బుద్ధరూపంబునన్
సాకల్యంబుగజన్మమందుఁబశుహింసన్మాన్పి, మా ర్కేల్ నమో
వాకంబుల్ వెగటించు లేని యెడమా పాల్ పుచ్చుకొండంచుమీ
కైకో లందినమేఁక లీచనవు పోఁగా నెంత వాపోవునో ! 42

ఓకరుణాస్వరూప భవదుగ్రవాతిన్ విని శిష్యులున్ సుధీ
లోకము గూడు పెద్దసభలోనికి మాదుకళాలయంబునం
దేకడనుండి వచ్చెనొకో యెవ్వరుఁ దోలినఁ బోదు నెవ్వగన్
మేఁక యొకెండు త్వాత్పట సమీపమునందు నె ప్రాకులాడుచున్

ఎవరిని వెతపెట్టదు నీ
నపవిరహం బెడియు లేనినాహృదయంబున్
జవజవఁ జేసె నహింసా
పవనార్పితపుణ్యపూతచారుశరీరా ! 43

గౌరవం బది నీయందుఁ గలదు కాని
నేను నీయుద్యమంబులో లేను దొల్లి

సుకవియు దేశభక్తుఁడును శూరుఁడు ముప్వురు నాదుమేనువ్ర
చ్చుకొనియె పుణ్యలోకములఁ జొత్తురు, వారన భీతి నాకహిం
సకుఁడవె? నన్ను నస్తమితుసల్పుచుమూఁడురకాల. నావ్యథన్
గను మిటు లుండు నంచు రవి గాఱియ వెట్టెనొ నిన్ను గుండులన్

చెలమజలంబుపోలె మరిఁజెచ్చెర భావము లూరుచుండెడున్
గలమును సాగు బల్ వడిగఁ గబ్బము నీపయి వ్రాయ, తేజమేల్
తల గలవేల్పుటయ్య దయతామరతంపర యో! భవత్కృపా
బలమొ! యెఱుంగనయ్యెదఁ బ్రబంధము విస్తరభీతి నాపుడున్

తావకార్ధాంగి కస్తూరిదేవి సాధ్వి
చెఱను నీవో అహింసకిచ్చితిరి మేను
తెగువతోఁ దీసిపోని శూరాల్మగలు మీరు
వందనంబులు మీ కభివందనములు. 53

అకుటిలచారువృత్త మనహంకృతిపాత్రము మాతృదేశపూ
జక సహకారినాయకము సత్యదయానయశాంతిదాంతిబో
ధకము స్వరాజ్యలాభసముదాత్త మహింసము గాంధిముఖ్యనా
యకము విషాదనాటక మహో! ముగిసెన్ భరతోక్తి శూన్యమై

కడుకొని ప్రాణమిత్రు లటు గన్పడుచున్ బ్రతిబంధకంబు లె
వ్వడు నెవోసల్పుచున్ బొరుగుపోరులు దెచ్చుచుండఁగం బుతే
ర్పడఁ గడముట్టఁ జేసితిరె! భారతదేశమణి ప్రదీపమున్
పడమటిగాడ్పులార! యిది పాయని పాపము నవ్వఁ బోకుఁడీ.

కులకఁగాఁ బోకుఁడీ మహాబలుల మంచుఁ
గాఁగలరు మీరు బలి మహానాగములకు

సుకవియు దేశభక్తుఁడును శూరుఁడు మువ్వురు నాదు మేనుఁబ్ర
చ్చుకొనియె పుణ్యలోకములఁ జొత్తురు, వారన భీతి నా కహిం
సకుఁడవె? నన్ను నస్తమితు సల్పుచు మూఁడుర కాల. నావ్యథన్
గను మిటు లుండు నంచు రవి గాఁజియు వెట్టెనొ నిన్ను గుండులన్

చెలమజలంబువోలె మరిఁ జెచ్చెర భావము లూరుచుండెడున్
గలమును సాగు బల్ వడిగఁ గబ్బము నీపయి వ్రాయ, తేజమేల్
తల గలవేల్పుటయ్య దయతామరతంపరయో! భవత్కృపా
బలమొ! యెఱుంగనయ్యేదఁ బ్రబంధము విస్తరభీతి నాపుడున్

తావకార్ధాంగి కస్తూరిదేవి సాధ్వి
చెఱపు నీవో అహింస కిచ్చితిరి మేను
తెగువతోఁ దీసిపోని యాల్మగలు మీరు
వందనంబులు మీ కభివందనములు. 53

అకుటిలచారువృత్త మనహంకృతిపాత్రము మాతృదేశపూ
జక సహకారినాయకము సత్యదయానయశాంతిదాంతిబో
ధకము స్వరాజ్యలాభసముదాత్త మహింసము గాంధిముఖ్యనా
యకము విషాదనాటక మహా! ముగిసెన్ భరతోక్తిశూన్యమై

కడుకొని ప్రాణమిత్రు లటు గన్పడుచున్ బ్రతిబంధకంబు లె
వ్వడు నొనసల్పుచున్ బోరుగుపోరులు దెచ్చుచుదుండఁగంబు తే
ర్పడఁ గడముట్టఁ జేసితిరె! భారతదేశమణి ప్రదీపమున్
పడమటిగాడ్పులార! యిదిపాయనిపాపము నన్నుఁ బోకుఁడీ.

కులకఁగాఁ బోకుఁడీ మహాబలుల మంచుఁ
గాఁగలరు మీరు బలి మహానాగములకు

లోకారాధనముం బొనర్పఁగ దయాళూ! నీవు శ్రీరామున
కై కష్టంబుల నైన సైఁచెదవు మాత్రిచ్ఛానుసారంబుగా
నా కానన్ సనతీసహోదరముగా నల్లాడె రాముండు నీ
వా ? కారన్ సనతీసహోదరముగా నల్లాడితౌఁ బ్రీతిగన్

చేసెమహోపకార మినసింహుఁడు తా నపకారకారి కా
కాసురముఖ్యకోటి కటె ఆదరణీయచరిత్ర ! నీవునుం -
జేసితివో ! మహోపకృతిఁ జెట్టలు చేసినవారికిన్ దయా
భాసుర ! రాముఁ డెల్లరకుఁ బ్రాణము నీవటెయుర్వికంతకున్

జగమున్ రామమయంబుఁ జేసె నతఁ డాశ్చర్యంబుగా నీవునీ
జగమున్ గాంధిమయంబొనర్చితివి, రాజ్యంబుం బ్రజావాంఛితం
బుగఁ బాలించె నతండు నీవ నటులేవో! రామరాజ్యంబుఁ గూ
ర్పఁగ లోనెంచితివిర్వురున్ సుగుణులౌరా! యేకపత్నీవ్రతుల్

దేవతోత్తముఁ డయ్యె సీతావిభుండు
గుహకపివిభీషణాదులఁ గూడి మెలఁగె;
చక్రివ్రీడితుఁడ వయ్యె సౌమ్య! నీవు
హీనులాదిగ నెల్లరతోను మనవె? 64

మోక్షంబు నెవ్వ రెవ్వర
పేక్షింతురో రం డటంచుఁ బిలిచె నతఁడు నీ
వో! క్షమ మెంచి దాస్యవి
మోక్షమునకుఁ బిలిచితివి సమూహముగఁ బ్రజన్ 65

రాము భజియింప వచ్చుచు
రామునిపై మనసు నిలిపి 'రామా! రామా!

లోకారాధనముం బొనర్పఁగ దయాళూ! నీవు శ్రీరామున
కే కష్టంబుల నైన సైఁచెదవు మాత్రిచ్ఛానుసారంబుగా
నా కానన్ ససతీసహోదరముగా నల్లాడె రాముండు నీ
వా? కారన్ ససతీసహోదరముగా నల్లాడితౌఁ బ్రీతిగన్

చేసె మహోపకార మినసింహుఁడు తా నపకారకారి కా
కాసురముఖ్యకోటి కకొ ఆదరణీయచరిత్ర! నీవునుం
జేసితివో! మహోపకృతిఁ జెట్టలు చేసినవారికిన్ దయా
భాసుర! రాముఁ డెల్లరకుఁ బ్రాణము నీవ యెయుర్వికంతకున్

జగమున్ రామమయంబుఁ జేసె నతఁ డాశ్చర్యంబుగా నీవునీ
జగమున్ గాంధిమయంబొనర్చితివి, రాజ్యంబుం బ్రజావాంఛితం
బుగఁ బాలించె నతండు నీవు నటులేవో! రామరాజ్యంబుఁ గూ
ర్పఁగ లోనెంచితివిర్వురున్ సుగుణులౌరా! యేకపత్నీవ్రతుల్

దేవతోత్తముఁ డయ్యె సీతావిభుండు
గుహాకపివిభీషణాదులఁ గూడి మెలఁగె;
చక్రివర్తీడితుఁడ వయ్యె సౌమ్య! నీవు
హీనులాదిగ నెల్లరతోను మనవె? 64

మోక్షంబు నెవ్వ రెవ్వ ర
పేక్షింతురో రం డటంచుఁ బిలిచె నతఁడు నీ
వో! క్షమ మెంచి దాస్యవి
మోక్షమునకుఁ బిలిచితివి సమూహముగఁ బ్రజన్ 65

రాము భజియింప వచ్చుచు
రామునిపై మనసు నిలిపి ‘రామా! రామా!

గూరిచి స్వర్గఖండ మిదిగో ననఁ జేసి సమస్తభోగముల్
చేరఁగఁ జేసి యుండె నివసింపఁగఁ జేయుము వేంకటేశ్వరా!

మంగళ మగు నీకృతికిన్
మంగళ మీకృతిని గొన్నమహనీయునకున్
మంగళము విన్నవారికి
మంగళములె కలుగు భరతమాతకు నెపుడున్ 72

తిరుపతి వేంకటపతిపై
వరసేవానందలహరి వ్రాసినప్రోడా !
విరచించి గాంధిచరితం
బరి పెట్టితిఁ గొనుము వేంకటప్పయప్రెగడా ! 73

గద్యము

ఇది శ్రీకాశ్యపగోత్ర జగన్నాథాచార్య పుత్ర శ్రీరామకల్యా
ణాంధ్రకాదంబరీ కావ్యాలోకాది బహుగ్రంథ రచనా
ధౌరేయ పూర్ణప్రజ్ఞ నామధేయ ప్రణీతంబగు
ఆత్మసమర్పణంబునఁ తృతీయ బిందువు
సర్వంబు సమాప్తంబు

శ్రీ

గూరిచి స్వర్గఖండ మిదిగో ననుఁ జేసి సమస్తభోగముల్
చేరఁగఁ జేసి యుండె నివసింపఁగఁ జేయుము వేంకటేశ్వరా!

మంగళ మగు నీకృతికిన్
మంగళ మీకృతిని గొన్న మహనీయునకున్
మంగళము విన్నవారికి
మంగళములె కలుగు భరతమాతకు నెపుడున్ 72

తిరుపతి వేంకటపతిపై
వరసేవానందలహరి వ్రాసినప్రోడా!
విరచించి గాంధిచరితం
బరి పెట్టితిఁ గొనుము వేంకటప్పయప్రెగడా! 73

గద్యము

ఇది శ్రీకాశ్యపగోత్ర జగన్నాథాచార్య పుత్ర శ్రీరామకల్యా
ణాంధ్రకాదంబరీ కావ్యాలోకాది బహుగ్రంథ రచనా
ధౌరేయ పూర్ణప్రజ్ఞ నామధేయ ప్రణీతంబగు
ఆత్మసమర్పణంబునఁ తృతీయ బిందువు
సర్వంబు సమాప్తంబు

శ్రీ

42

శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము
సుల్తాన్ బజార్ — హైద్రాబాదు.

ఈ దిగువ పేర్కొనబడిన తేదీనాడు కాని అంతకు పూర్వము కాని ఈ పుస్తకము వాపసు చేయవలెను. (తిరిగి ఈయవలెను).

తేది.

శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము
సుల్తాన్ బజార్ – హైద్రాబాదు.

ఈ దిగువ పేర్కొనబడిన తేదీనాడు కాని అంతకు పూర్వము కాని ఈ పుస్తకము వాపసు చేయవలెను. (తిరిగి ఈయవలెను).

తేది.